విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 91 | ఆదివారం, జూన్ 30, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2

వారెవ్వా టీమిండియా...

టీ20 వరల్డ్ కప్ మనదే

టీ20 వరల్డ్ కప్ విజేతగా అవతరించిన రోహిత్ సేన

ఫైనల్లో 7 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం

అద్భుతంగా బౌలింగ్ చేసిన హార్దిక్ పాండ్యా, బుమ్రా

రాణించిన కోహ్లీ, అక్షర్ పటేల్

రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా ప్రపంచ విజేతగా అవతరించింది. సస్పెన్స్ థ్రిల్లర్ తలపించిన ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాను ఓడించి ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024ను సగర్వంగా ఒడిసిపట్టింది. వెస్టిండీస్ లోని బ్రిడ్జిటౌన్ లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించి చాంపియన్ గా నిలిచింది. ఈ టీ20 వరల్డ్ కప్-2024 విజయంతో టీమిండియాకు రూ.19.95 కోట్లు పారితోషికం లభించనుండగా... రన్నరప్ దక్షిణాఫ్రికా రూ.10.64 కోట్లు అందుకోనుంది! మరోవైపు, దక్షిణాఫ్రికా జట్టు ఈ ఓటమితో తీవ్ర నిరాశకు గురైంది. ఆ జట్టు వరల్డ్ కప్ చరిత్రలో ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. కప్ చేజిక్కించుకోవాలన్న ఆశలు నెరవేరకపోవడంతో సఫారీ ఆటగాళ్లు కన్నీటి పర్యంతమయ్యారు.

వివరాలు 2లో

తెలంగాణ ఇక మెడికల్ హబ్

శంషాబాద్‌లో వెయ్యి ఎకరాల్లో మెడికల్ టూరిజం

ప్రతి పౌరుడికీ ఉచిత వైద్యం అందేలా డిజీ కార్డులు

హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ నగరం అభివృద్ధి

త్వరలోనే ఎయిర్‌పోర్టు, టెక్స్‌టైల్ పార్కు: రేవంత్‌రెడ్డి

నగరంలో మెడికవర్ ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం

వరంగల్, హనుమకొండల్లో విస్తృతంగా పర్యటన

వరంగల్/బాలసముద్రం, జూన్ 29 : తెలంగాణ రాష్ట్రాన్ని మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందిందని, విద్య, వైద్యం, విద్యుత్తు నిరంతరం ఉండటంతోపాటు ఫార్మా, ఐటీ, టూరిజం, విద్యాసంస్థలు నగరాన్ని ఆ స్థాయిలో నిలిపాయని తెలిపారు. కొవిడ్ సమయంలో మన దేశంలో వ్యాక్సిన్ తయారు చేసిన నాలుగు కంపెనీల్లో మూడు హైదరాబాద్‌కు చెందినవేనని గుర్తు చేశారు. శనివారం వరంగల్, హనుమకొండ జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించారు. తొలుత వరంగల్ కాకతీయ టెక్స్‌టైల్ పార్కును, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించి.. హనుమకొండ కలెక్టరేట్‌లో వరంగల్ నగర అభివృద్ధిపై సమీక్షించారు. అనంతరం హనుమకొండ హంటర్ రోడ్డులో నిర్మించిన మెడికవర్ మల్టీ నేషనల్ ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 1965లో ఇందిరాగాంధీ దూరదృష్టితో హైదరాబాద్‌లో ఐడీపీఎల్ సంస్థను ఏర్పాటు చేశారని, ఈ సంస్థలో పరిశోధనలు చేసిన ఉద్యోగులు, చూసి నేర్చుకున్నవారే పలు కంపెనీలు నెలకొల్పారని పేర్కొన్నారు. ఆ తరువాత రాజీవ్‌గాంధీ దేశంలో కంప్యూటరీకరణకు శ్రీకారం చుట్టారని, ఫలితంగానే తెలంగాణలో ఐటీ రంగం రాణించిందని, హైదరాబాద్‌కు అదాయం పెరిగిందని

(మిగతా 2వ పేజీలో)

మాజీమంత్రి డీఎస్ కన్నుమూత

ఇంట్లోనే గుండెపోటుతో మృతి

పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా సేవలు

మోదీ, రేవంత్, కేసీఆర్ సంతాపం

అధికారిక లాంఛనాలతో నేడు నిజామాబాద్‌లో అంత్యక్రియలు

2లో

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందించనున్న సీఎం చంద్రబాబు

జులై 1న పెరిగిన పెన్షన్‌లు అందజేయనున్న కూటమి ప్రభుత్వం

తాడేపల్లి మండలం పెనుమాకలో పెన్షనర్ల ఇళ్లకు వెళ్లనున్న సీఎం చంద్రబాబు

వారికి తన చేతులమీదుగా పెన్షన్ల పంపిణీ

ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జులై నుంచి పెంచిన పెన్షన్లు పంపిణీ చేయనుంది. ఏప్రిల్ నుంచి పెరిగిన పెన్షన్ తో కలిపి జులై 1వ తేదీన రూ.7 వేల పెన్షన్ ఇవ్వనున్నారు. సచివాలయ సిబ్బంది పెన్షనర్ల ఇళ్లకు వెళ్లి రూ.7 వేలు అందించనున్నారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించనున్నారు. తాడేపల్లి మండలం పెనుమాకలో జులై 1వ తేదీన చంద్రబాబు పెన్షనర్ల ఇళ్లకు వెళ్లనున్నారు. పెంచిన పెన్షన్లను వారికి తన చేతుల మీదుగా అందించనున్నారు. ఓ సీఎం పెన్షనర్ల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందజేయడం దేశంలోనే ఇది తొలిసారి. ఈ సందర్భంగా, సీఎం చంద్రబాబు పెన్షన్ అందించడమే కాకుండా, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోనున్నారు.

కొండగట్టులో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

కొండగట్టులో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం ప్రత్యేక పూజలు

పెద్దఎత్తున తరలివచ్చిన అభిమానులు

2లో

వారెవ్వా టీమిండియా

రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా ప్రపంచ విజేతగా అవతరించింది. సస్పెన్స్ థ్రిల్లర్ తలపించిన ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాను ఓడించి ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024ను సగర్వంగా ఒడిసిపట్టింది. వెస్టిండీస్ లోని బ్రిడ్జిటౌన్ లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించి చాంపియన్ గా నిలిచింది. ఈ టీ20 వరల్డ్ కప్-2024 విజయంతో టీమిండియాకు రూ.19.95 కోట్లు పారితోషికం లభించనుండగా... రన్నరప్ దక్షిణాఫ్రికా రూ.10.64 కోట్లు అందుకోనుంది! మరోవైపు, దక్షిణాఫ్రికా జట్టు ఈ ఓటమితో తీవ్ర నిరాశకు గురైంది. ఆ జట్టు వరల్డ్ కప్ చరిత్రలో ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. కప్ చేజిక్కించుకోవాలన్న ఆశలు నెరవేరకపోవడంతో సఫారీ ఆటగాళ్లు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 176 పరుగులు చేయగా... ఛేదనలో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 169 పరుగులు చేసింది. ఓ దశలో హెన్రిచ్ క్లాసెన్ భయపెట్టినా... హార్దిక్ పాండ్యా సమయోచితంగా బౌలింగ్ చేసి మ్యాచ్ ను మలుపుతిప్పాడు. క్లాసెన్ ను హార్దిక్ పాండ్యా అవుట్ చేయడమే మ్యాచ్ లో టర్నింగ్ పాయింట్ అని చెప్పాలి. క్లాసెన్ 27 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్లతో 52 పరుగులు సాధించాడు. చివరి ఓవర్లో దక్షిణాఫ్రికా విజయానికి 6 బంతుల్లో 16 పరుగులు కావాల్సి ఉండగా... మరోసారి బంతిని అందుకున్న హార్దిక్ పాండ్యా... ఆ ఓవర్ ను అద్భుతంగా విసిరి టీమిండియాకు చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని ఖరారు చేశాడు. ఆ ఓవర్లో తొలి బంతికి మిల్లర్ భారీ షాట్ కొట్టగా, బౌండరీ లైన్ వద్ద సూర్యకుమార్ యాదవ్ అద్భుత రీతిలో పట్టిన క్యాచ్ మరో మేలిమలుపు అయింది. ఆ క్యాచ్ ను వదిలి ఉంటే సిక్సర్ అయ్యేది. అదే ఓవర్లో రబాడా కూడా అవుట్ కావడంతో దక్షిణాఫ్రికా కథ దాదాపుగా ముగిసింది! మొత్తమ్మీద ఆ ఓవర్లో రెండు వికెట్లు తీసిన పాండ్యా 8 పరుగులే ఇచ్చాడు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ చూస్తే... ఓపెనర్ క్వింటన్ డికాక్ 39, ట్రిస్టాన్ స్టబ్స్ 31, డేవిడ్ మిల్లర్ 21 పరుగులు చేశారు. టీమిండియా బౌలర్లలో హార్దిక్ పాండ్యా 3, అర్షదీప్ సింగ్ 2, జస్ప్రీత్ బుమ్రా 2, అక్షర్ పటేల్ 1 వికెట్ తీశారు. మధ్యలో బుమ్రా బౌలింగ్ చేసిన తీరు సూపర్బ్. కీలక దశలో పరుగులు ఇవ్వకుండా కట్టడి చేసి మ్యాచ్ ను భారత్ వైపు తిప్పాడు. డాట్ బాల్స్ వేసి దక్షిణాఫ్రికాను ఒత్తిడిలోకి నెట్టాడు. మిగతా పనిని హార్దిక్ పాండ్యా పూర్తి చేశాడు. అంతకుముందు, టీమిండియా ఇన్నింగ్స్ లో కోహ్లీ బ్యాటింగ్ హైలైట్ గా నిలిచింది. 34 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన టీమిండియా ఈ మ్యాచ్ లో పోరాడదగ్గ స్కోరు సాధించిందంటే అందుకు కారణం కోహ్లీ పట్టుదలే. కోహ్లీ 59 బంతుల్లో 76 పరుగులు చేయగా, అక్షర్ పటేల్ 47, శివమ్ దూబే 27 పరుగులతో రాణించారు. ఎంతో విలువైన ఇన్నింగ్స్ ఆడిన విరాట్ కోహ్లీకే 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' ఇచ్చారు. ఇక, టీమిండియా చరిత్రలో ఇది రెండో టీ20 వరల్డ్ కప్ టైటిల్. 2007లో ధోనీ నాయకత్వంలో భారత జట్టు టీ20 వరల్డ్

కప్ విజేతలు అయ్యాక, మళ్లీ ఇన్నాళ్లకు మనవాళ్లు కప్ ను గెలిచారు. 2014లో ఫైనల్స్ చేరినా అప్పుడు శ్రీలంక చేతిలో ఓటమి ఎదురైంది. ఓవరాల్ గా చూస్తే ఇది భారత్ కు నాలుగో ఐసీసీ కప్. 1983లో తొలిసారిగా వన్డే వరల్డ్ కప్ చేజిక్కించుకున్న భారత జట్టు... ఆ తర్వాత 2007లో టీ20 వరల్డ్ కప్, 2011లో వన్డే వరల్డ్ కప్, ఇప్పుడు 2024లో టీ20 వరల్డ్ కప్ ను సాధించింది. ఈ టీ20 వరల్డ్ కప్-2024 విజయంతో టీమిండియాకు రూ.19.95 కోట్లు పారితోషికం లభించనుండగా... రన్నరప్ దక్షిణాఫ్రికా రూ.10.64 కోట్లు అందుకోనుంది! మరోవైపు, దక్షిణాఫ్రికా జట్టు ఈ ఓటమితో తీవ్ర నిరాశకు గురైంది. ఆ జట్టు వరల్డ్ కప్ చరిత్రలో ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. కప్ చేజిక్కించుకోవాలన్న ఆశలు నెరవేరకపోవడంతో సఫారీ ఆటగాళ్లు కన్నీటి పర్యంతమయ్యారు. ఇక, టీమిండియా ఆటగాళ్లు కప్ గెలిచిన ఆనందంలో భావోద్వేగాలకు లోనయ్యారు. హార్దిక్ పాండ్యా చివరి బంతి విసరగానే... రోహిత్ శర్మ మైదానంలో పడిపోయి నేలను కసిదీరా కొడుతూ విజయోత్సాహాన్ని ప్రదర్శించాడు. హార్దిక్ పాండ్యా గెలిచిన ఆనందంలో ఏడ్చేశాడు. ముఖ్యంగా, టీమిండియా కోచ్ గా రాహుల్ ద్రావిడ్ కు ఇదే చివరి ఈవెంట్. ఈ వరల్డ్ కప్ ను గెలవడం ద్వారా టీమిండియా ఆటగాళ్లు ద్రావిడ్ కు ఘనంగా వీడ్కోలు పలికినట్టయింది. టీ20 వరల్డ్ కప్ గెలవడంతో ద్రావిడ్ కూడా తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యాడు. ద్రావిడ్ ను టీమిండియా ఆటగాళ్లు పైకెత్తి అభినందించారు.

తెలంగాణ ఇక మెడికల్ హబ్

అన్నారు. పార్మాసిటీలే కాకుండా తెలంగాణలో 10 నుంచి 12 వరకు ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. మిడిల్ ఈస్ట్ దేశాలు మనపై ఆధారపడుతున్నాయని, అక్కడివారు వైద్యం కోసం హైదరాబాద్, చెన్నై నగరాలకు వస్తున్నారని చెప్పారు.

శంషాబాద్‌లో మెడికల్ టూరిజం..

శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో వెయ్యి ఎకరాల్లో మెడికల్ టూరిజం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పేద ప్రజలకు వైద్య సేవలందించే సంస్థలకు ఉచితంగా స్థలాలు కేటాయించటంతోపాటు మౌలిక సదుపాయాలు కూడా ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. ఎయిర్‌పోర్టులో గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి, వైద్యం కోసం వచ్చేవారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉండే ప్రతి పౌరుడికి ఉచిత వైద్యం అందేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. వైద్యం అందక ఏ ఒక్కరు కూడా మృతి చెందారనే వార్త వినబడవద్దన్నారు. ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి, యునిక్ నంబరుతో డిజిటల్ కార్డులు ఇస్తామని, ఈ కార్డు ద్వారా ఏ ఆస్పత్రిలోనైనా ఉచితంగా చికిత్స పొందేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వివరించారు. ఇక వరంగల్ నగరాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే వరంగల్‌కు ఎయిర్‌పోర్టు, మాస్టర్ ప్లాన్ వస్తున్నాయని తెలిపారు.టెక్స్‌టైల్ పార్కును అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. హెల్త్, ఎడ్యుకేషన్, ఎకో, టెంపుల్ టూరిజం అన్నీ వరంగల్‌లోనే అభివృద్ధి చేసుకునే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని తెలిపారు. వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఉండే అతి పెద్ద మెడికవర్ ఆస్పత్రిని వరంగల్‌లో ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం తరపున అభినందనలు తెలిపారు. మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

కొండగట్టులో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం ప్రత్యేక పూజలు

పెద్దఎత్తున తరలివచ్చిన అభిమానులు

జగిత్యాల, జూన్ 29 : ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, సినీ నటుడు పవన్ కల్యాణ్ శనివారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. తాను ఇలవేల్పుగా కొలిచే ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో దీక్షా వస్త్రాలు, తలపాగాతో ఆలయానికి వచ్చిన పవన్ కల్యాణ్‌కు మేళతాళాలతో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పవన్ కల్యాణ్‌కు పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజ లు చేశారు. పవన్ కల్యాణ్ గోత్రనామాలతో అర్చకులు పూజలు నిర్వహిం చి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆశీర్వచనం అందించి శేష వస్త్రాన్ని, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. కాగా, గతేడాది పవన్ కల్యాణ్ తన ప్రచార వాహనం వారాహికి కొండగట్టులోనే పూజలు చేసి.. ఏపీలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తాను ఆశించిన ఫలితాలు రావడంతో అంజన్నకు మొక్కులు చెల్లించుకున్నారు.

భారీగా తరలివచ్చిన అభిమానులు...

కొండగట్టుకు పవన్ కల్యాణ్ వస్తున్నారన్న సమాచారంతో ఆయన అభిమానులు, జనసేన కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఆ ప్రాంతానికి చేరుకున్నారు. తెలంగాణ, ఏపీలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చారు. జై శ్రీరామ్, జై హనుమాన్, జై జనసేన, పవన్ కల్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అభిమానుల కేకలు, కేరింతలు, ఈలలతో కొండగట్టు ప్రాంతం మారుమోగింది. పవన్ కల్యాణ్ రాక సందర్భంగా జగిత్యాల- కరీంనగర్ హైవే రోడ్డు నుంచి కొండగట్టుకు వచ్చే గుట్ట రోడ్డుకు ఇరువైపులా అభిమానులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. దారి పొడవునా ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలికారు. అభిమానులకు ఆయన అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అంతకుముందు కొండగట్టుకు వస్తున్న క్రమంలో సిద్దిపేట జిల్లా సరిహద్దులో పవన్‌కు ఘనస్వాగతం లభించింది. సిద్దిపేట అర్బన్ మండలంలోని పొన్నాల, ములుగు మండలంలోని ఒంటిమామిడి, వర్గల్ వద్ద అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు. పొన్నాల వద్ద తెలంగాణ పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గజమాలను ఆయన స్వీకరించారు.

పోలీసుల భారీ బందోబస్తు...

పవన్ కల్యాణ్ కొండగట్టు పర్యటన సందర్భంగా పోలీసులు అడుగడునా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానులు భారీ సంఖ్యలో రావడంతో వారిని నిలువరించడం పోలీసులకు కష్టంగా మారింది. కాగా, పవన్ కల్యాణ్ వెంట ప్రముఖ ఆర్కిటెక్చర్ ఆనంద్ సాయి కూడా కొండగట్టుకు వచ్చారు. గతంలో అప్పటి సీఎం కేసీఆర్ కొండగట్టు దేవస్థాన అభివృద్ధి కోసం జరిపిన పర్యటనలోనూ ఆనంద్ సాయి కీలక పాత్ర పోషించారు. యాదాద్రి మాదిరిగానే అంజనాద్రిని అభివృద్ధి పరచడానికి అవసరమైన ప్రణాళికను ఆనంద్ సాయి రూపొందించి కేసీఆర్‌కు అందజేశారు. ప్రస్తుతం ఆయన పవన్ కల్యాణ్‌తో కలిసి రావడం చర్చనీయాంశమైంది.

మాజీమంత్రి డీఎస్ కన్నుమూత

ఇంట్లోనే గుండెపోటుతో మృతి..
పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా సేవలు
మోదీ, రేవంత్, కేసీఆర్ సంతాపం
అధికారిక లాంఛనాలతో నేడు అంత్యక్రియలు

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ (75) కన్నుమూశారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఉదయం గుండెపోటుతో జూబ్లీహిల్స్‌లోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు.డీఎస్ భౌతికకాయానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మల్లురవి, కాంగ్రెస్ సీనియర్ నేతలు షబ్బీర్ అలీ, వీ హన్మంతరావు, మధుయాష్కీగౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, జీ నిరంజన్ నివాళులర్పించారు.

ప్రముఖుల సంతాపం

డీఎస్ మృతిపై ప్రధాని మోదీ ట్విట్టర్‌లో సంతాపం తెలిపారు. ఆయన మరణం తనను ఎంతో బాధించిందని పేర్కొన్నారు.కాంగ్రెస్‌కు ఆయన చేసిన సేవలు మర్చిపోలేనివని సీఎం

రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డీ శ్రీనివాస్ మరణంపై బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ మాజీ సీఎం జగన్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాజనర్సింహ, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

'పవర్ కమిషన్' లీకులు ఇవ్వడమేంటి: జగదీష్‌రెడ్డి

హైదరాబాద్: విద్యుత్ కొనుగోలు ఒప్పందాలకు సంబంధించి కేసీఆర్‌పై నింద వేద్దామనే ఉద్దేశంతోనే ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి కేసీఆర్ ఒక్కరే విద్యుత్ కొనుగోలు ఒప్పందం రాసుకోలేదని, అప్పటి ఛత్తీస్‌గఢ్ సీఎం రమణ్‌సింగ్ కూడా సంతకం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర డిమాండ్ మేరకు విద్యుత్ ప్రాజెక్టులను కేసీఆర్ నిర్మించారని చెప్పారు. జస్టిస్ నర్సింహారెడ్డి నేతృత్వంలోని పవర్ కమిషన్‌కు తన వాదనను మెయిల్ రూపంలో పంపించిన అనంతరం శనివారం(జూన్29) ఆయన మీడియాతో మాట్లాడారు. రెండు ప్రభుత్వాల మధ్య లంచాలకు ఎక్కడైనా ఆస్కారం ఉంటుందా అని ప్రశ్నించారు. విచారణ కమిషన్ మీడియా సమావేశం పెట్టి లీకులు ఇవ్వడంపై అభ్యంతరం తెలిపాను. 'సబ్ క్రిటికల్ టెక్నాలజీతో దేశంలో 2017 నాటికి 17 పవర్ ప్రాజెక్టులు నిర్మాణం అవుతున్నాయి. భద్రాద్రి 800 మెగావాట్లతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ, యాదాద్రి సబ్ క్రిటికల్ టెక్నాలజీతో పవర్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమోతో సబ్ క్రిటికల్, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ అనే తేడా లేకుండా పోయింది. అన్నీ అనుకూలంగా వున్న తర్వాతనే దామరచర్లలో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాం. బొగ్గు కేటాయింపు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంది. ప్రతి పవర్ ప్లాంట్ 10 శాతం విదేశీ బొగ్గును వాడాలని కేంద్ర ప్రభుత్వం రూల్ పెట్టింది. సింగరేణి బొగ్గు ఉండటం వల్ల విదేశీ బొగ్గుకు మేం ఒప్పుకోలేదు'అని చెప్పారు.

డ్రగ్స్‌తో జీవితం అంధకారమే

నిట్ మాజీ విద్యార్థి నవీన్ నాయక్ పశ్చాత్తాపం
ఏడేళ్లుగా ఇంటికి వెళ్లడం లేదని వెల్లడి..తల్లిదండ్రులకు క్షమాపణ
మాదాపూర్‌లో నాయక్ సహా నలుగుర్ని అరెస్టు చేసిన పోలీసులు
'డ్రగ్స్'పై 8712671111 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

గచ్చిబౌలి (హైదరాబాద్): 'చెడు స్నేహాల వల్ల నేను డ్రగ్స్‌కు బానిసనయ్యా. తల్లిదండ్రులు ఎంత చెప్పినా మారలేదు. చదువు మధ్యలోనే మానేశా. జీవితం అంధకారంగా మారిపోయింది. యువత డ్రగ్స్ బారిన పడొద్దు..'అంటూ నిట్ మాజీ విద్యార్థి నవీన్ నాయక్ చెప్పిన మాటలు ఆలోచింపజేస్తున్నాయి. వివరాలివి. హైదరాబాద్ బోయినపల్లికి చెందిన కురుమ్‌తోత్ రాథోడ్ నవీన్ నాయక్ (27) చదువులో చురుకుగా ఉండేవాడు. 2015లో ఆలిండియా 800వ ర్యాంక్ సాధించి ట్రిచి (తిరుచిరాపల్లి) ఎన్ఐటీలో చేరాడు. అయితే చెడు సహవాసాలతో మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డాడు. విషయం తెలిసిన తల్లిదండ్రులు ఎంతో నచ్చ చెప్పారు. అయినా పెడచెవిన పెట్టాడు. 2018లో చదువు మానేసి బెంగళూరులో మార్కెటింగ్ రంగంలో పని చేసినా ఆదాయం లేకుండా పోయింది. దీంతో డ్రగ్స్ పెడ్లర్‌గా మారాడు. ఈ క్రమంలోనే 2022లో ఎండీఎంఏ డ్రగ్‌ను వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి సప్లయ్ చేయడంతో దుండిగల్ పీఎస్‌లో కేసు నమోదైంది. 2023లో కేరళలోని పలక్కడ్ పీఎస్‌లో నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులో శిక్ష పడింది. తాజాగా మాదాపూర్ పీఎస్ పరిధిలో గంజాయి సేవించేందుకు వెళ్లి పోలీసులకు చిక్కాడు.

ఒత్తిడిని అధిగమించాలి

విద్యార్థులు ఒత్తిడి పేరిట డ్రగ్స్‌కు బానిస కావద్దని, వ్యాయామం, యోగా లాంటివి చేయడం ద్వారా ఒత్తిడిని అధిగమించాలని నవీన్ నాయక్ చెప్పాడు. భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని మీడియాతో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశాడు. తల్లిదండ్రులు తనకెంతో చేశారని, వారు చెప్పిన మాటలు పెడచెవిన పెట్టి జీవితం నాశనం చేసుకున్నానంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఏడేళ్లుగా ఇంటికి వెళ్లడం లేదని చెబుతూ తల్లిదండ్రులను క్షమాపణ కోరాడు.

కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్

ఖమ్మంలో రేపు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పర్యటన

ఖమ్మంలో ప్రయివేటు ఆసుపత్రిని ప్రారంభించ నున్న డిప్యూటి సీఎంమధిర నియోజక వర్గంలోని చింతకానిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనరేపు రాత్రికి మధిర క్యాంపు కార్యాలయంలో డిప్యూటి సీఎం బసమధిర నుంచి హైద్రాబాద్‌కు సోమవారం తిరుగు ప్రయాణం గౌరవ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ఖమ్మంలో జిల్లాలో పర్యటిస్తారు. హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు బయలుదేరుతారు. ఖమ్మంకు చేరుకునే డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం, పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలుకుతారు. ఉదయం 11గంటలకు ఆర్‌సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్‌ను ప్రారంభిస్తారు. ఆక్కడి నుంచి చింతకాని మండలం గాంధినగర్ కు చేరుకొని రూ.175లక్షలతో గాంధినగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆతరువాత మధిర మండలం వంగవీడు గ్రామానికి మధ్యాహ్నం 1.15గంటలకు చేరుకుంటారు. రూ. 30 కోట్లతో బోనకల్లు-అల్లపాడు- వంగవీడు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధిర క్యాంపు కార్యాలయానికి మధ్యాహ్నం 2గంటలకు చేరుకుంటారు. భోజన విరామం ఆనంతరం మధ్యాహ్నం 3గంటలకు మధిర మండలం చిలుకూరు గ్రామాంలోని శివాలయం వద్ద రూ.70లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. రూ. 285లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. తరువాత మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకుంటారు. రూ. 275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను-సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్తాపన చేస్తారు. ఆతరువాత మాటూరు గ్రామానికి చేరుకొని రూ.500లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పాల్గొంటారు. ఆతరువాత రాత్రికి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడే బస చేస్తారు. సోమవారం ఉదయం 7గంటలకు మధిర క్యాంపు కార్యాలయం నుంచి హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు.

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన

చెక్కులను పంపిణీ చేసిన చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్

ఎల్కతుర్తి జూన్ 29 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కే డి సి సి బ్యాంకు నందు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కులను ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబ సభ్యులకు (నామినీ) కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ , విశాల సహకార సంఘం చైర్మన్ శ్రీ శ్రీపతి రవీందర్ గౌడ్ అందజేశారు. బ్రాంచ్ లో ముగ్గురు ఖాతాదారులు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించినారు. అంతకుమునుపే వారి పేరును బీమా చేయించినందున భీమా మొత్తం ఆరు లక్షలు (ఒక్కొక్కరికి రెండు లక్షల) చొప్పున వారి కుటుంబ సభ్యులగు శ్రీమతి గునిగంటి సరిత దండేపల్లి, శ్రీమతి అయిలబోయిన లతా మాణిక్యపూర్, లోల్లేటి శ్రీలత చింతలపల్లి లకు శ్రీ రవీందర్ గౌడ్ మేనేజర్ స్రవంతి చేతుల మీదుగా అందజేశారు, రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమ తమ లక్ష్యం అని ప్రతి ఒక్క ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవనజ్యోతి మరియు సురక్ష బీమా యోజన లో పథకంలో భాగంగా బీమా సౌకర్యం కేవలం 456 రూపాయలు చెల్లించి బీమా సౌకర్యం పొందగలరని చెప్పారు. అందులో భాగంగానే మరణించిన వారి కుటుంబ సభ్యులకు చెక్కులు అందించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు మేనేజర్ స్రవంతి ఫీల్డ్ ఆఫీసర్ మోడెం ప్రవీణ్ , సొసైటీ వైస్ చైర్మన్ శేషగిరి, ఎఫ్ ఎల్ సి లింగమూర్తి బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

హుజురాబాద్ MLA

పాడి కౌశిక్ రెడ్డి ఇకనైనా నీ వైఖరి మార్చుకో

రాచపల్లి సాగర్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 29:స్థానిక జమ్మికుంట మండలంలో విలేకరుల సమావేశంలో రాచపల్లి సాగర్ మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని విమరిషించెస్తాయి నీది కాదు హుజురాబాద్ పాడి కౌశిక్ రెడ్డి...హుజురాబాద్ నియోజకవర్గం మానేరు వాగు ప్రాంతం నుండి వేల టన్నుల ఇసుక తరలించి ఈ ప్రాంతాని ఎడారి పాలు చేసిన కౌశిక్ రెడ్డి... రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని విమర్శించెస్థాయి నీదికాదు... ఎలక్షన్ల ముందు 1000 కోట్లు తెచ్చి హుజరాబాద్ నియోజకవర్గాని అబివృద్ధి చేస్తా అని వాగ్దానం చేయడం జరిగింది కాని 1000 కోట్ల అబివృద్ధి ఏవి కౌశిక్ రెడ్డిగారు... తెలంగాణ మానుకోట ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై రాలురువ్విన నువ్వు పోన్నం ప్రభాకర్ గారిని విమరించడం నీస్తాయికాదు. ఇది చాలా సిగ్గుచేటు కాని ఇకనైనా నీ వైకరి మార్చుకోపోతె హుజరాబాద్ నియోజకవర్గం నుండి నిన్ను తరిమికొట్టె సమయం వస్తుంది హుజురాబాద్ పాడి కౌశిక్ రెడ్డి ఖబర్దార్.....ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, శనిగరపు తరుణ్,రాచపల్లి అజయ్,శనిగరపు రమేష్,రాచపల్లి అశ్విన్,దాసరి కార్తీక్ పాల్గొన్నారు

పలు గ్రామాలలో ఎంపీడీవో పర్యటన

జన్నారం మండలం విలేఖరి, జన సముద్రం న్యూస్, జూన్ 29 జన్నారం మండల ఎంపీడీవో శశికళ పలు గ్రామాలలో పర్యటించారు. శనివారం సాయంత్రం ఆమె జన్నారం మండలంలోని కిష్టాపూర్, దేవుని గూడా, కవ్వాల్ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ నర్సరీలను సందర్శించి మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా గ్రామాలలో ఉన్న పలు కాలనీలలో పర్యటించి పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

కాట్నం కాడి కాసులకు కక్కుర్తి పడే సంస్కృతికి స్వస్తి పలకాలి

మాదిగలు విద్యావంతులు గా తయారు కావాలి.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 29 జూన్ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకత గల కళాకారులు ఉన్న విషయం విధితమే. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక తదితర గ్రామాలలో డప్పులు వాయిస్తూ పలువురు కాట్నం కాడి కాసులు (డబ్బులు)కు కక్కుర్తి పడుతూ కొంతమంది మాదిగలు ఈ రకంగా వ్యవహరిస్తున్నారని సామాజిక కార్యకర్తలు, మేధావి వర్గాలు, సామాజిక విశ్లేషకులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.వివిధ గ్రామాలలోని కాలనీలలో డప్పులు వాయిస్తూ మూడు బజారులలో చెమటోడుస్తూ..కాసుల కోసం కింద బొర్లాడుతూ ఇప్పటికీ అదే సాంప్రదాయాలు కొనసాగిస్తున్నారు. డప్పు వాయించడం మాదిగల సంస్కృతి కాదంటూ.. మాదిగలు మహోన్నతమైన చరిత్ర కలవారని అభిప్రాయాన్ని వెల్లడించారు. అటువంటి డప్పు కు స్వస్తి పలికి చదువులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, జీవితంలో ఉన్నత స్థితికి ఎదిగాలని, జీవితంలో రాణించాలని పలువురు ఉపన్యాసకులు (వక్తలు) కోరుతున్నారు. కాట్నం కాడ వెదజల్లే కాసులకు ఆశ పడడం, క్రింద పడే కాసులు (డబ్బులు) కక్కుర్తి కోసం మాదిగలు ఈ డప్పు వాయిస్తూ కళాకారులమంటూ..ఈరకంగా వ్యవహరించడం సబబు కాదు. మాదిగలు కాదు మహారాజులుగా ఎదగాలంటూ సాంకేతిక నైపుణ్యాల పట్ల

ప్రత్యేక శ్రద్ధ కనబరచాలంటూ సమ సమాజాన్ని నిర్మించాలని విద్యా వంతులకు తగు విధంగా సూచనలు చేస్తూ మేధావి వర్గాలు, సామాజిక విశ్లేషకులు హితవు పలికారు. మాదిగలు వారి వారి కుటుంబాలలోని పిల్లలను పాఠశాలలకు పంపించి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత తల్లి దండ్రుల భుజ స్కందాలపై ఎంతైనా ఉంది. మాదిగలు ప్రపంచ మేధావి బి. ఆర్. అంబేద్కర్ ఆలోచనను నేటి యువత ఆలకించి ఆచరణలో పెట్టి మరో మహత్తరమైన జీవిత చరిత్రను నిర్మించి నంది అవార్డులను, భారతరత్న అవార్డులను, గిన్నిస్ రికార్డులను కైవసం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

ఐటిడిఎ ముట్టడిని జయప్రదం చేయండి : ఆర్.మధుసూదన్ రెడ్డి.

జన సముద్రం న్యూస్, మణుగూరు, జూన్ 29. వలస ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని జులై 1వ తారీఖున భద్రాచలం లో జరిగే ప్రదర్శనను, ఐటీడీఏ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి వలస ఆదివాసీలను కోరారు. శనివారం మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని వలస ఆదివాసీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో జీవిస్తున్న మూల ఆదివాసీలను గత ప్రభుత్వం గిరిజనులే కాదని అవమానించింది.ఈ ప్రాంతం నుంచి వెళ్లిపోవాలని భూమిపై హక్కు లేదని పోడు పట్టాలు ఇవ్వమని, వారికి ఇచ్చిన సర్టిఫికెట్లను రద్దు చేయాలని భవిష్యత్తులో ఎటువంటి సర్టిఫికెట్ ఇవ్వమని చెప్పింది. దాని కారణంగా ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు సర్టిఫికెట్లు లేక విద్యార్థులు చదువులకు దూరమయ్యారు. ఎన్నికల్లో మూల ఆదివాసులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. వలస ఆదివాసి గ్రామాలకు రక్షిత మంచినీరు, విద్యుత్తు, రహదారి సౌకర్యం, విద్యా ,వైద్య సదుపాయం ,రేషన్ కార్డులు, కుల సర్టిఫికెట్ ఇవ్వాలని, అవసరమైన నిధులు ఇవ్వాలి అన్నారు. వలస ఆదివాసీల పోడు భూములకు సర్వే చేసి పట్టాలి ఇవ్వాలని, వారి గ్రామాలకు

ఇండ్లకు గ్రామపంచాయతీలో నమోదు చేసి, ఇంటి నెంబర్లు ఇవ్వాలని అన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం జూలై ఒకటవ తారీఖున భద్రాచలం లో జరిగే ప్రదర్శనను, ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని ప్రతి ఆదివాసి పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గంగయ్య, భీమయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి అమలు కానున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కేసుల నమోదు,విచారణ విషయంలో ఏవైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలు,సూచనలతో వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరోజు పనిచేయాలని సూచించారు.దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు.గుట్కా,మట్కా,జూదం,బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను

చేపట్టాలని సూచించారు.సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు మరియు సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మృతి

జన్నారం మండల విలేకరి, జన సముద్రం న్యూస్, జూన్ 29ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మృతి చెందారు. శుక్రవారం రాత్రి ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శనివారం ఉదయం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించే క్రమంలో మార్గమధ్యంలో ఇచ్చోడ వద్ద ఆయన మృతి చెందారు. రమేష్ రాథోడ్ గత టిడిపి ప్రభుత్వం హాయంలో ఖానాపూర్ ఎమ్మెల్యేగా, ఆదిలాబాద్ ఎంపీగా, జడ్పీ చైర్మన్గా పనిచేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రమేష్ రాథోడ్ ఖానాపూర్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. రమేష్ రాథోడ్ మృతితో ఖానాపూర్ నియోజకవర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రమేష్ రాథోడ్ మృతిపై ఆంధ్ర ప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అలాగే పలువురు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, నాయకులు కూడా రమేష్ రాథోడ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. రమేష్ రాథోడ్ అంత్యక్రియలు ఆదివారం జరగనున్నాయి.

కవ్వాల్ అభయారణ్యాన్ని సందర్శించిన పిఓ

జన్నారం మండలం విలేఖరి, జనసముద్రం న్యూస్, జూన్ 29జన్నారం మండలంలోని కవ్వాల్ అభయారణ్యాన్ని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్తా సందర్శించారు. శుక్రవారం ఉదయం ఆమె జన్నారం మండలంలోని గొండుగూడా మల్యాల నుండి బైసన్ కుంట వరకు జంగల్ సఫారీ చేశారు. వన్యప్రాణులు, పక్షులు, పర్యటక ప్రాంతాలను ఆమె చూశారు. ఈ కార్యక్రమంలో పలువురు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ధరణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని

సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 29: ప్రతినిధి ధరణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ సిసిఎల్ఏ కార్యాలయం నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని తహసీల్దార్ ,రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా ప్రణాళికా బద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ ,మ్యు టేషన్ వంటి దరఖాస్తుల రికార్డులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. అన్ని మాడ్యు ల్స్ లో దాఖలైన దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేసి పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు.

రైతు భరోసా సంతకాల సేకరణలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 29 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక సొసైటీ ఆవరణంలో జరిగిన రైతు బంధు(భరోసా) అమలుపై రైతుల అభిప్రాయ సేకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు ఈరోజు తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం నందు ప్రత్యేక సర్వసభ్య సమావేశం సింగిల్ విండో చైర్మన్ డి సి సి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.సూర్యాపేట జిల్లా సహకార శాఖ డిప్యూటీ రిజిస్టర్ గజవెల్లి శ్రీనివాస్ గారు రైతుల అభిప్రాయాలను సేకరించారు.రైతులందరూ 10 ఎకరాల వరకు ఉన్న రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరినారు. వ్యవసాయం సాగు చేసే రైతుల భూములకే రైతు భరోసా కల్పించాలని కోరినారు వ్యవసాయానికి అనుగుణంగా లేని భూములను రైతు భరోసా నుంచి తొలగించాలని కోరినారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా కల్పించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో..... సూర్యాపేట జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ ఆడిటర్ రామచంద్రయ్య ఏ డి ఏ జగ్గు నాయక్ ఏ ఓ బాలకృష్ణ ఏ ఈ ఓ మనోహర్, లక్ష్మీప్రసన్న , సృజన లు, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు పెండెం యాదగిరి ,రామచంద్రు ,మల్లయ్య ,బిక్షం రెడ్డి ,రవీందర్ రెడ్డి యాకయ్య, ఇదప్ప ,రామ నర్సమ్మ ,పూలమ్మ వివిధ గ్రామాల రైతులు ,సొసైటీ సిబ్బంది యాదగిరి ,మహేష్ ఉమేష్ పాల్గొన్నారు.

కిష్టాపురానికి తారు రోడ్డు మంజూరు చేయాలి.

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్

జనసముద్రం// ప్రతినిధి// మునగాల//29/06/2024//నేషనల్ హైవే 65 నుంచి కిష్టాపురం గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం నాడు కిష్టాపురం రోడ్డును పరిశీలించి మాట్లాడుతూ రోడ్డు గుంతలుగా చాలా అధ్వానంగా ఉందని ప్రయాణికులకు అసౌకర్యంగా ఉందని వర్షాకాలంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు వెంటనే స్థానిక ఎమ్మెల్యే మంత్రిగారు స్పందించి కిష్టాపురానికి తారు రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో దొంతగాని నాగేశ్వరరావు సురగాని పరుశురాం సట్టు కోటేశ్వరరావు అమరబోయిన ఉపేందర్ రాజుల నవీన్ , పోలంపల్లి మనీ, పోలంపల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత...

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

ఎంపిడిఓ రమేష్ దిల్ దీయార్..

మునగాల జన సముద్రం ప్రతినిధి 29//06//2024సీజనల్ వ్యాధులు రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ రమేష్ దిల్ దీయార్ అన్నారు.మండలంలో తాడ్వాయి గ్రామంలో శనివారం పరిశుభ్రత పై ఎంపిడిఓ రమేష్ దిల్ దీయార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. వార్డుల్లో డ్రైనేజీలు, రోడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. మలేరియా, డెగీ కేసులు లేకుండా పంచాయతీల్లో శానిటేషన్ చర్యలు చేపట్టాలన్నారు. దోమలు పెరగకుండా మురుగు కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య,రేపాల ప్రాథమిక హాస్పిటల్ వైద్య అధికారి డాక్టర్ శ్రీశైలం, లింగం రామకృష్ణ, లింగయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సతీష్

జన్నారం మండలం విలేఖరి, జన సముద్రం న్యూస్, జూన్ 29.జన్నారం మండలం లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా కస్తూరి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఉదయం జన్నారం పట్టణంలో లయన్స్ క్లబ్ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ ను లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేదలకు లయన్స్ క్లబ్ ద్వారా సేవలు అందిస్తామని తెలిపారు. కాగా సతీష్ ను పలువురు అభినందించారు.

మహిళా సంఘాలకు గుడ్ న్యూస్ చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రతి గ్రామంలో మీసేవ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 29 జూన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు, స్వయం సహాయక బృందాలకు తీపి కబురు (గుడ్ న్యూస్) చెప్పింది. ప్రతి గ్రామంలో మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతను ఆయా గ్రామాలలోని మహిళా సంఘాలకు, స్వయం సహాయక బృందాలకు అప్పగించనుంది.మహిళా శక్తి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు మీసేవ కేంద్రాలను మంజూరు చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు తగు విధంగా ఆదేశాలు జారీ చేసింది. పంద్రాగస్టు నాటికి ఈ మీసేవ కేంద్రాలను ప్రారంభించాలని సర్కారు భావిస్తోంది. విద్యార్థులకు జాబ్ నోటిఫికేషన్, ఫీజులు చెల్లింపులు, ఆధార్ కార్డులు, వాటి సవరణలు, రేషన్ కార్డు సవరణలు, ఓటర్ గుర్తింపు కార్డు లను తదితర కార్డులతో పాటు గా ధరణి పాసు బుక్కులను కూడా మీసేవ కేంద్రాల ద్వారా అందిస్తున్న విషయం విధితమే. హుజరాబాద్ నియోజకవర్గం లోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో ఇప్పటికే విచ్చలవిడిగా మీసేవ కేంద్రాలు నెలకొన్నాయి. యువతకు ఉపాధి అవకాశాలు కూడా

ఉన్నాయి. హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక తదితర మండలాలలోని ఆయా గ్రామాలలోని మహిళా సంఘాలకు, స్వయం సహాయక బృందాలకు మీసేవ కేంద్రాల స్థాపన తో కొంతమేరకు ఉపాధి లభించే అవకాశాలు మెండుగా ఉండబోతున్నాయి.

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :29 నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటుచేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైన గిరిజన నియోజకవర్గంలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టి,బీసీ,మైనారిటీ నిరుపేదలు ఎక్కువగా ఉండే నియోజకవర్గం గతం 30 సంవత్సరాల నుండి దేవరకొండ మారుమూల ప్రాంతం నియోజకవర్గం అయినా తెలంగాణ రాష్ట్రంలో దేవరకొండకు మంత్రి వర్గంలో చోటు కల్పించలేదు. నేనావత్ బాలు నాయక్ కు సామాన్య కార్యకర్త నుంచి జడ్పిటిసిగా, మార్కెట్ కమిటీ చైర్మన్గా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ గా, జిల్లా పరిషత్ చైర్మన్గా, రెండోసారి అందరూ ప్రజల మధ్య భారీ మెజార్టీతో గెలిచి ప్రజల యొక్క అభిమానాన్ని పొందారు. ప్రజలకు చేరువై ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పెండింగ్లో ఉన్నటువంటి నక్కలగండి ప్రజెంట్, ఎస్ఎల్బీసీ, మహిళా డిగ్రీ కళాశాల, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్ మరియు కల్వకుర్తి ఎత్తిపోతల, డిండి ప్రాజెక్టు అభివృద్ధి ద్వారా,లింక్ కెనాల్ ద్వారా, చాలా చెరువులు కుంటలు నిండి గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలకు సాగునీరు అందే అవకాశం ఉంటుంది. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం భీమనపల్లి చెరువు మినీ ట్యాంక్ బండ్లుగా, ఏర్పాటు నూతన ఆర్టీవో ఆఫీస్ ఏర్పాటు అభివృద్ధికి నోచుకొని విషయాలు చాలా ఉన్నాయి. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి ప్రదాత ప్రజల మనిషి,

నిరంతరం ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తిత్వం కలిగిన మనుషి,ప్రగాఢంగా ఉన్న వ్యక్తికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గంలో చోటు కల్పించి మారుమూల ప్రాంతమైన దేవకొండను అభివృద్ధి పథంలో నడిపించుటకు దేవరకొండ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, రిటైడు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అంకం చంద్రమౌళి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణమాచారి,సయ్యద్ అజ్మతుల్ల (పాషా భాయ్),ముసిని సత్యం,బాబు రాం నాయక్ , ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు తూటుపల్లి శ్రీను, గౌరోజు బ్రహ్మచారి,వనం బుచ్చయ్య,వనం శ్రీనివాసులు,గిరి ,పున్న మల్లేష్,ముసిని వీరయ్య, బీసీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

గుండుంబా పై అలుపెరగని యుద్ధం ప్రకటించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 29 తెల్లవారుజామున నుండి గుడుంబా స్టావారాలపై విరుచుకుపడ్డ మహబూబాబాద్ జిల్లా పోలీసులు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా లో గుడుంబా పూర్తి నిర్మూలనకై పని చేస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగంగుడుంబా స్టావారాలపై పోలీసుల దాడులు ...మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాలమేరకులి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్టావారాలపై పోలీసుల దాడులుమహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా సావరాలపై దాడులు నిర్వహించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ నుండి అధికారులు సిబ్బంది కలసి గుడుంబా స్టావారాలపై దాడులు నిర్వహించారు.ఈ దాడులలో 33 కేసులు నమోదు చేయడం జరిగింది.అలాగే 328 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, నల్ల బెల్లం 210 కేజీలు, 8870 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో అధికారులు మరియు సిబ్బంది కలిపి 174 పోలీసులు పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా లో గుడుంబా స్తావరాలకు చోటు లేదన్నారు.ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.మహమ్మారిలాంటి గుడుంబాకు అలవాటు పడి ఎంతోమంది కుటుంబాలను చిన్నబిన్నం చేసుకొని చివరకి ప్రాణాలు

పోగొట్టుకుంటున్నారని తెలిపారు.అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన అమ్మిన వెంటనే దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఇక పై గుడుంబా రహిత జిల్లా గా మానుకోట ఉండబోతుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు.

బోనాలకు నిధుల కోసం అప్లై చేసుకోండి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 29 జూన్ :బోనాల జాతర సందర్భంగా అమ్మ వారి ఆలయాల నిర్వాహకులు జాతర నిధులు పొందడానికి దరఖాస్తులను అందజేయాలని మల్కాజ్ గిరి ఆల్వాల్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఫోన్ నంబర్ 7396840487 ,బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,ఫోన్ నంబర్ 9866664565 సంప్రదించాలని కోరారు, టెంపుల్ లెటర్ హెడ్ మీద దరఖాస్తు చేయడంతో పాటు రెండు టెంపుల్ ఫొటోస్ బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ నిర్వాహకుడి ఆధార్ కార్డు జిరాక్స్ గత సంవత్సరం బోనాల జాతర నిధులు మంజూరైన పత్రాలు జతపరిచి అందజేయాలన్నారు.

ధరణి పోర్టల్ అప్లికేషన్ వారంలోపు పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

జనసముద్రం వనపర్తి జిల్లా న్యూస్ జూన్ 29.జిల్లాలో వివిధ రంగాల్లో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు....ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశంపై సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలని, అనంతరం జిల్లా కలెక్టర్ తాసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రసంగిస్తూ జిల్లా వ్యాప్తంగా తాసిల్దార్. ఆర్ డి ఓ. అదనపు కలెక్టర్ రెవిన్యూ కలెక్టర్ వివిధ దశలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాల అన్నరు, దరఖాస్తులో ఎక్కువ భాగం పెండింగ్ మోటిషన్. సక్సె షన్. టి ఎల్ 33. డేటా కరెక్షన్ వంటి సులువుగా పరిష్కరించగలవే ఉన్నాయని. వాటిని వేగవంతం చేయాలని. దరఖాస్తులను అనవసర కారణాలతో రిజెక్ట్ చేయకుండా నాణ్యతగా పరిష్కరించాలని అన్నారు. రాబోయే వారం రోజులు అందరు తహసిల్దార్లు రోజుకు 100 చొప్పున దరఖాస్తుల పరిష్కారం చేయాలని అన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎలమంచిలి పద్మజ పదవీ విరమణ.

పినపాక, జనసముద్రం న్యూస్, జూన్ 29.పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గ భవాని ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పదవి పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.పి చైతన్య చేతుల మీదుగా పినపాక మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్గా 35 సంవత్సరాలు సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి అవార్డులను,రివార్డులను సొంతం చేసుకున్నారు.జిల్లా స్థాయిలో ఒక ఉద్యోగిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని నేడు పదవి విరమణ చేస్తుండటం కొంచెం బాధగా ఉందని డాక్టర్ దుర్గ భవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల మెడికల్ ఆఫీసర్ కారం మధు, జానంపేట మెడికల్ ఆఫీసర్ శృతి, ఆల్లపల్లి మెడికల్ ఆఫీసర్ రేవంత్, మణుగూరు మెడికల్ ఆఫీసర్స్ శివ కుమార్, నిషంత్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అనాధ శవం ఖననం

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్,

జూన్ 29జన్నారం పట్టణంలోని శ్రీలంక కాలనీలో ఒక అనాధ వ్యక్తి మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని ఖననం చేయడం జరిగిందని జన్నారం మండల పోలీసులు తెలిపారు. శ్రీలంక కాలనీలోని చర్చి వెనకాల జగ్గు అనే వ్యక్తి మృతి చెందినట్లు పంచాయతీ కార్యదర్శి రాహుల్ ఫిర్యాదు చేశారన్నారు. దీంతో వైద్యులు, పోలీసుల సమక్షంలో పంచనామా చేసి పంచాయతీ కార్మికులు అనాధ వ్యక్తి జగ్గు మృతదేహాన్ని ఖననం చేయడం జరిగిందని స్థానిక పోలీసులు వివరించారు.

రమేష్ రాథోడ్ పార్థివదేహానికి నివాళి

జన్నారం మండల విలేఖరి, జనసముద్రం న్యూస్, జూన్ 29మాజీ ఎంపీ, బీజేపీ నేత రమేష్ రాథోడ్ పార్థివ దేహానికి బిజెపి జన్నారం మండల నాయకులు నివాళులర్పించారు. శనివారం సాయంత్రం వారు ఉట్నూరు పట్టణంలోని రమేష్ రాథోడ్ స్వగృహానికి వెళ్లి అక్కడ రమేష్ రాథోడ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. ప్రజా ప్రతినిధిగా రమేష్ రాథోడ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కిరాణా షాపులలో తూనికలు కొలతల శాఖ అధికారుల తనిఖీ

చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ జూన్ 29 యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పలు కిరాణా షాపులలో తూనికలు, కొలతల శాఖ అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని పలు కిరాణా షాపులపై ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి పి.రామకృష్ణ విస్తృతంగా తనిఖీలు నిర్వహించి కిరాణా షాపులోని ప్యాకేజీలపై తయారీకేంద్రం చిరునామా, కస్టమర్ కేర్ నెంబర్, ఈమెయిల్ అడ్రస్ లేకపోవడాని గుర్తించారు. దీంతో వివిధ కిరాణా షాపులపై ఐదు కేసులు నమోదు చేసి 75 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా తూనికలు, కొలతల శాఖ అధికారి మాట్లాడుతూ.. వ్యాపారస్తులు తమ దుకాణాలలో డిక్లరేషన్ లేని ప్యాకేజీలు అమ్మరాదని అటువంటివి తనిఖీలలో దొరికితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా ప్యాకింగ్ చేసేవారు విధిగా ప్యాకింగ్ లైసెన్స్ తీసుకోవాలని వేయింగ్ మిషన్స్ వాడేవారు వెరిఫికేషన్ సర్టిఫికెట్లు తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు. తూకంలో తేడా లేకుండా వ్యాపారం చేయాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. వినియోగదారులు కోరితే వారికి తమ వేయింగ్ మిషన్ కరెక్ట్ గా ఉందా లేదా అనే విషయాన్ని ఒకటి నుంచి ఐదు కేజీల వరకు ఏదైనా బాటు పెట్టి చూపించాల్సి ఉంటుందని తెలిపారు. వినియోగదారులకు ఎటువంటి ఫిర్యాదులు ఉన్న తూనికలు, కొలతల శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని లేదా వాట్సాప్ నెం. 9010651783 కు ఫిర్యాదు చేయాలని సూచించారు

ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం..ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 29 పదవి విరమణ పొందుతున్న ఎస్.ఐ షేఖ్ అహ్మద్ (పిసిఆర్), మరియు డి. కుమారస్వామి (రూరల్ పోలీస్ స్టేషన్) గారికి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్ ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ.. 40 సంవత్సరాలు పోలీసు శాఖలో పోలీసు కానిస్టేబుల్ నియామకమై, 40 సంవత్సరాలుగా విధులను నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొంది,. సర్వీస్ మొత్తంలో ఎ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతి పొంది, ఈ రోజు పదవి విరమణ చేస్తున్నారని అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు.రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున మీకు, మీ కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిం స్తామ న్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ శరవయ్య, ఆర్.ఐ సాంబశి వరావు, ఎస్.ఐ దీపిక తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన ఎంపీ చామల,ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 29 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ లోని ఎయిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా వారు ఎయిమ్స్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని ఎయిమ్స్ ఆసుపత్రి ఎండిని కోరారు.అదేవిదంగా అన్ని కొత్త భవనాలు త్వరగా పూర్తి చేయాలని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు-2024 అందుకున్న అంకం చంద్ర మౌళి

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :29 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళికి లైఫ్ టైం అచీవమెంట్ నేషనల్ అవార్డు 2024. అంకం చంద్రమౌళి తాను 34 సం. రాలు విద్యారంగంలో, 12 సం రాలు ప్రభుత్వ పెన్షందారుల సంఘానికి, సంవత్సర కాలము లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర ద్వారా బీద విద్యార్థులకు, బీద కుటుంబాలకు సహాయం చేయడం, ఉచిత ఆరోగ్య, కంటి పరిక్షా కేంద్రాలు నిర్వహించడం, కరోనా సమయంలో పనులు లేక ఆహారానికి అవస్థలు పడుతున్న కూలీజనాలకు మేమున్నాం అంటూ పద్మశాలి ప్రొఫెషనల్, ఆఫీసియల్ అసోసియేషన్ ద్వార నిత్యావసర సరుకులు అందజేయడం మొదలగు కార్యక్రమంలో చురుకుగా పాలుగొంటున్న సేవలకు గుర్తింపుగా బహుజన సాహిత్య జాతీయ అకాడమి న్యూ ఢిల్లీ వారు 2024 సంవత్సరానికి లైఫ్ టైమ్ అచీవమెంట్ జాతీయ అవార్డు ఈ నెల 25 తేదీన సుందరయ్య విజ్ఞాన భవనంలో జరిగిన సమావేశంలో బహుజన సాహిత్య జాతీయ అకాడమి న్యూడిల్లి అధ్యక్షులు నల్ల రాదాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహిత అంకం చంద్రమౌళి మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం ఆనందంగా వుంది అని ఈ సమాజము పట్ల నా బాధ్యతనుగుర్తుంచుకుంటాను అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా

రాష్ట్ర సాధన ఉద్యమకారులు దరువు ఎల్లన్న, మచ్చ బాస్కర్ రాష్ట్ర బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు, అవార్డు కమిటీ జిల్లా అధ్యక్షులు, సామాజిక వేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాలుగోన్నారు

జిల్లాలలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని.. ఇంచార్జీ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్

ధరణి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి..జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 29 శనివారం రోజున రెవెన్యూ శాఖ సీసీఎల్ఏ ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో శనివారం రోజున నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పైన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెండింగ్ లో ఉన్న ధరణి అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లాలో మండలాల వారీగా గ్రామాల వారీగా ధరణి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలను పరిష్కరించాలని ఇంచార్జీ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇంచార్జీ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ గారి ఆదేశాల ననుసరించి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యల పై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లను ఆదేశించారు.

ఈ వీడియో కన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో మహ బూబా బాద్ అలివేణి, తొర్రూరు ఆర్డీవో నర్సింహ రావు,వివిధ మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్లోని రెవెన్యూ విభాగానికి చెందిన వివిధ శాఖల సూపరిండెంట్లు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 29:తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. ఈ నెల 30 నుండి జూలై 04 వరకు కొనసాగనున్న డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వ హిం చారు. ఎగ్జామ్ ఏర్పాట్లపై సమీక్ష జరుపుతూ, అధికారులకు సూచనలు చేశారు. ఎలాం టి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షలో నిర్ణీత తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9:30 లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మధ్యాహ్నం 2: 00 లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఆలస్యమైతే పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరగదు అన్నారు. పరీక్షలు సాఫీగా కొనసాగేలా సంబంధిత అధికారులతో పాటు చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ చికిత్సకు ఏఎంఎంలను ఏర్పాటు చేయాలని, సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. బయోమెట్రిక్ విధానం అమలులో ఉన్నందున అభ్యర్థులు కనీసం రెండు గంటల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. అధికారులు అందరు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు కలిసిన ఎమ్మెల్యే బాలు నాయక్

జూన్ 29 (జన సముద్రం న్యూస్ చింతపల్లి)ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు ఇళ్లను కోల్పోయిన భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. శనివారం దేవరకొండలో తనను కలిసిన కిష్టారాయినిపల్లి భూ నిర్వాసితుల సమస్యలు తెలుసుకుని ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి వారి సమస్యలు పరిష్కరించాలని ఆర్డీఓకు సూచించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి నిర్వాసితులకు వర్తించేలా చేస్తానన్నారు.గత ప్రభుత్వ హయాంలో డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా కిష్టరాయినిపల్లి ఈదుల గండి ప్రాంతాలలో ఇండ్లను కోల్పోయిన బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తోపాటు నష్టపరిహారం భూనిర్వాసితులు లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నష్టపరిహారాన్ని అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తాను అన్నారు గ్రామస్తులు అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటానని గ్రామస్తులకు రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ని వచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కిష్టరాయినిపల్లి గ్రామస్తులతో పాటు పట్టణ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ రాష్ట్ర విభజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మొత్తం వెంకటయ్య పిఎసిఎస్ చైర్మన్ రైతులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

ధర్మపురి మరణం శ్రామిక వర్గాలకు తీరని లోటు. శంతన్ రామరాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 29 ధర్మపురి శ్రీనివాస్ మరణం శ్రామిక వర్గాలకు తీరని లోటని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. శనివారం నాడు 'మానుకోట మున్నూరుకాపు పటేల్స్ అసోసియేషన్" సభ్యులు డీఎస్ కు ఘనంగా నివాళులర్పించారు. తొలుత డీఎస్ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం వహించారు. సంఘ జిల్లా అధ్యక్షులు పిట్టల బుచ్చిరామారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో శంతన్ రామరాజు మాట్లాడుతూ ఉన్నత రాజకీయ విలువలకు డీఎస్ నిలువెత్తు నిదర్శనమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పిసిసి అధ్యక్షులుగా, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన డీఎస్ ప్రజాస్వామ్య విలువలకనుగుణంగా రాజకీయం చేశారన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్నత విద్యకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ గొప్ప నాయుడుని కోల్పోయిందని విచారం వ్యక్తంచేశారు. డీఎస్ ఎప్పుడూ పేద ప్రజల ఉన్నతి కోసం పోరాడారు అని అన్నారు. డీఎస్ భౌతికంగా మనమధ్య లేకపోయినా వారు నడిచిన మార్గం భావితరాలకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ఇంకా ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల శ్రీకాంత్, జిల్లా ఉద్యోగ సంఘ అధ్యక్షులు జెన్నారెడ్డి శ్రీనివాస్, కోడారి నాగేందర్, పిట్టల చంద్రశేఖర్, ఆవుల కుమార్, రావిశెట్టి చంద్రశేఖర్, జిన్నారెడ్డి నరేష్, శిరం శెట్టి రఘు, రామరాజు ప్రవీణ్, గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

కిషన్ నాయక్ పదవీ విరమణ సందర్భంగా ఘణ సత్కారము

మహా ముబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 29

కిషన్ నాయక్ పదవీ విరమణ సందర్భంగా ఘణ సత్కారము చేసిన డిఇఓ రామరావు, ఏ.ఎస్.ఓ సంతోష్, కురవి నోడల్ హెడ్ మాస్టర్ లచ్చిరాం నాయక్ ఇస్లావత్, సీరోల్ మండలం బాలాజి. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 35సం,,లుగా విద్యాక్షేత్రంలో అమూల్యమైన సేవలందించిన, అలుపెరుగని యోధుడు, మృధుస్వభావి, స్నేహశీలి, ప్రముఖ అంబేద్కర్ వాది, సామాజిక ఉద్యమ నేత, నిరాడంబరుడు, జాతీయ రాష్ట్రీయ స్థాయిలో అనేక అవార్డులు పొంది నేడు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారి గురించి ఎంత మాట్లాడినా తక్కువే. ఇలాంటి ఉపాధ్యాయుడు పిల్లలకు దొరికిన ఓ ఆణిముత్యం. 35 సంవత్సరాలుగా విద్యారంగంలో ఎన్నో సేవలు అందించిన కిషన్ సార్ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నారు తప్ప, తన జీవితం మొత్తం ప్రజా జీవనానికి అంకితం చేస్తారు అనేవారు చెప్పారు. కిషన్ నాయక్ పదవీ విరమణ అభినందన సభకి పాల్గొన్న మాజీ సూపర్డెంట్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, డాక్టర్ వెంకటరాములు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సర్జన్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నెహ్రూ రాథోడ్, ఏసీజీఈ శ్రీరాములు, ఎంఈఓ ఫుల్ చందు నాయక్, ఎంఎన్ఓ వెంకటేశ్వరరావు, కంబాలపల్లి స్కూల్ కాంప్లెక్స్ ఇన్చార్జి హెచ్ఎం విష్ణువర్ధన్, సభాధ్యక్షులు సమ్మెట వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునీత, ఉపాధ్యాయ బృందం బ్రహ్మం, సైదులు రెడ్డి, వెంకటేశ్వర్లు, మధుసూదన చారి, మహేష్ , ప్రభావతి దేవి, మంజుల, సరిత, శ్రీ వాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రథమ కర్తవ్యం

-డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్: జూన్ 29:రైతుల సంక్షేమమే ప్రథమ కర్తవ్యమని,రైతులకు ప్రభుత్వం అండగా ఉండేలా కృషి చేస్తామని డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య అన్నారు. శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జెండా వెంకటాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు బంధుపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరికీ రైతుబంధు కావాలనే డిమాండ్ నేపథ్యంలో వారి సలహాలు, సూచనలను ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేయడమే సహకార సంఘం ప్రథమ కర్తవ్యమన్నారు. అంతేకాకుండా రైతులకు సహకార సంఘాల ఆధ్వర్యంలో అన్ని రకాల సేవలు సమయానికి అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాథోడ్ బిక్కు, ఏ ఈ ఓ గోవర్ధన్ రెడ్డి, సీ ఈ ఓ విష్ణు వర్ధన్ రావు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

రైతులు తమ పంటల నమోదును కచ్చితంగా చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల

కామేపల్లి జన సముద్రం జూన్ 29:రైతులు తమ పంటలను కచ్చితంగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల కోరారు. శనివారం మండలంలోని ప్రత్తి, కరివేద సాగు చేసిన వరి పంట పొలాలను సందర్శించారు. క్షేత్ర స్థాయిలో ఏఈఓ లు నమోదు చేస్తున్న పంటల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కాండం కు బొట్టు పెట్టే పద్ధతిలో మోనోక్రోటోఫోస్ పురుగు మందును వాడడం వలన రసం పీల్చే పురుగులను నివారించవచ్చని తెలిపారు. కరివేద సాగు చేస్తున్న రైతులు వరి వెదజల్లిన రెండు రోజులకు, 20-25 రోజుల వ్యవధిలో రెండు సార్లు కలుపు మందు పిచికారి చేయడం వల్ల మంచి లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు బానోత్ శ్రీకన్య, బానోతు మహేష్ ,బానోత్ జగదీశ్వర్, కిన్నెర ప్రతిభ, గుగులోతు ఉష, షేక్ మున్ని రైతులు పాల్గొన్నారు.

మాచర్ల నుంచి శ్రీశైలం కు సైకిల్ యాత్ర

జనసముద్రంన్యూస్, జూన్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు,టీడీపి కార్యకర్త కంభంపాటి వెంకట రమణ (చంటి) తన మిత్రులైన గోపవరపు కేశవ,గాడిపర్తి సాయి తో కలిసి జూలకంటి బ్రహ్మానందరెడ్డి అఖండ మెజార్టీతో ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే కావాలని మొక్కుకున్నారు. ఇక మొక్కుకున్నట్టే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 33,318 ఓట్ల మెజారిటీతో గెలవడం జరిగింది. ఇక ఆ మొక్కును తీర్చుటకు శనివారం మాచర్ల నుంచి శ్రీశైలం కు సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఈ సైకిల్ యాత్రకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆర్యవైశ్య టిడిపి నాయకులు, నియోజకవర్గ టిడిపి నాయకులు ,కార్యకర్తలు సంఘీభావం తెలిపారు .

మాచర్ల నుండి శ్రీశైలం వరకు సైకిల్ యాత్ర చేపట్టిన టీడీపీ కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జూన్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, వెల్దుర్తి.

మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గా జూలకంటి బ్రహ్మారెడ్డి అత్యధిక మెజారిటీతో (33,318) గెలిచిన సందర్భంగా మాచర్ల పట్టణానికి చెందిన కంభంపాటి వెంకట రమణ (చంటి),గోపవరపు కేశవ,గాడిపర్తి సాయి ప్రముఖ శైవక్షేత్రం అయిన శ్రీశైలం నకు శనివారం సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఈ సైకిల్ యాత్రకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి సంఘీభావం తెలిపారు . ఉదయం మాచర్ల నుండి యాత్ర ప్రారంభమై 9.30ని.లకు మండల కేంద్రమైన వెల్దుర్తి కి చేరుకుంది. వెల్దుర్తి లో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి ఈ సైకిల్ యాత్రకు సంఘీభావం తెలిపారు . ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పాలొల్లే పానం తిచిండ్రు వారిది కాని భూమి కోసం ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నారు అంటున్న గ్రామస్తులు

ఒక్కడినే చేసి భూమి ఎలా దున్నుతావో దున్ను అని బెదిరించారు అందువల్ల చనిపోయాడని అంటున్న ప్రసాద్ భార్య.

జన సముద్రం న్యూస్ జూన్ 29 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తగూడెం గ్రామంలో భూమి తగాదాల వల్ల ఒక నిండు ప్రాణం బలి తీసుకున్నారు పాలో ల్లే ప్రాణం తీశారు తాతల భూమి కోసం మూడో తరం మనవళ్లు ప్రసాద్ ను బెదిరించడం వల్లనే అతను చనిపోవడం జరిగింది ప్రసాద్ గత సంవత్సరం ఆ భూమిని దున్ని పంట వేశాడు ఆ పంటను ధ్వంసం చేసి పంట ఎలా పండిస్తావో చూస్తామని బెదిరించారు ఆ తర్వాత పెద్ద మనుషుల సమక్షంలో ఆ గొడవ సద్దుమణిగింది తిరిగి కాలం మీదికి వచ్చిందని ప్రసాదు తన తండ్రి ఆస్తి అయిన భూమిని దున్ని విత్తనాలు చల్లే క్రమంలో తిరిగి మళ్లీ అడ్డుపడ్డారు ఈ విషయమై మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎస్సై గారికి ఫిర్యాదు చేశాడు ఆ క్రమంలో బయ్యారం ఎస్సై గారు పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకోమని వారి ఇరువురిని మందలించి పంపిస్తాడు ఒక్కడినే ఉన్నా అని నా వెనుక ఎవ్వరూ లేరని మా తాత అన్నదమ్ముల పిల్లలు చాలామంది ఉండటంవల్ల నన్ను ఎలాగైనా చంపుతారని భయంతో మనస్థాపానికి గురి అయిన ప్రసాద్ నిన్న రాత్రి సుమారుగా 10 గంటల సమయంలో బలవ మరణానికి సిద్ధపడ్డాడు తాతలు సంపాదించిన ఆస్తిపై కన్ను వేసి వారి ఆస్తి వారే పంచుకొని తిరిగి మా తాత సంపాదించిన ఆస్తిలో కూడా వాటాలు పెట్టమని బెదిరించారు ప్రసాద్ కి న్యాయం జరగదనే స్వభావంతో ఉరి వేసుకొని చనిపోయాడు గ్రామస్తుల నిర్ణయం మేరకు ఆ భూమి కచ్చితంగా ప్రసాద్కే చెందుతుందని వారు కావాలని అడ్డం తిరిగి బెదిరించడం వల్ల ప్రసాద్ ఉరి వేసుకొని చనిపోయాడని అంటున్న గ్రామస్తులు ఈ కేసు విషయమై బయ్యారం పోలీసులు ప్రసాద్ బాడీని పోస్టుమార్టం తరలించి విచారణ చేపట్టారు

నామినేటెడ్ పదవుల్లో కురువలకు ప్రాధాన్యత ఇవ్వాలి

కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :కర్నూలు జిల్లాలో కురువలు అత్యధికంగా ఉన్నప్పటికీ రాజకీయంగా ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేకపోవడంతో చాలా ఏళ్లుగా వెనుకబడి ఉన్నాం. 2024 ఎన్నికల్లో ఎంపీ సీటు కేటాయించిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు బహుమతిగా గెలిపించినట్లు జిల్లా గౌరవ అధ్యక్షులు కిష్టన్న తెలిపారు. శనివారం కర్నూలు నగరంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి .జి .భరత్ ను జిల్లా కురువ సంఘము నాయకులు శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .కే .రంగస్వామి ,జిల్లా కోశాధికారి కే .సి నాగన్న జిల్లా ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, పెద్దపాడు ధనుంజయులు .జిల్లా ప్రదాన కార్యదర్శి ఎం .కే . రంగస్వామి మాట్లాడుతూ జిల్లాలో ఐదు లక్షల ఓటర్లు ఉన్నప్పటికీ ఎన్నో ఏళ్లుగా రాజకీయాలకు అంటరాని వారిగా ఉంచిన పార్టీలు ఎన్నికల్లో ఎంపీ స్థానాన్ని బస్తిపాడు నాగరాజుకు కేటాయించినందుకు గెలిపించి చంద్రబాబుకు కురువ కులస్థులు బహుమతిగా ఇచ్చామని ఆయన అన్నారు. తేలుగుదేశం పార్టీలో కష్టపడిన కురువ కులస్తులకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని చంద్రబాబు నాయుడు ,నారా లోకేష్ , పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మరియు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు కురువ కులస్తుల తరఫున . మా కురువల మీద తెలుగుదేశం పార్టీ ఉంచుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని అన్నారు. నమ్మకానికి

మారుపేరైన కురువలకు నామినేటెడ్ పదవుల భర్తీ సమయంలో కూడా కురువ కులస్థులను దృష్టిలో ఉంచుకుని అన్ని నియోజకవర్గాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాము . ఈ కార్యక్రమం లో జిల్లా కురువ మహిళా సంఘము అధ్యక్ష ,కార్యదర్శి టి .శ్రీలీల,కురువ అనితమ్మ , జిల్లా నాయకులు కే దేవేంద్ర,బి .సి . తిరుపాల్, పుల్లన్న, నాగయ్య ,హరిదాసు, నాగశేషులు, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కేసులను పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అధాలత్ మంచి వేదిక

జాతీయ లోక్ అధాలత్ న్యాయ విజ్ఞాన సదస్సు లో అడ్మినిస్ట్రేషన్ జడ్జి పి. మంగకుమారి వెల్లడి.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 29ఏలూరు, సామరస్యంగా కోర్టు కేసుల నుండి విముక్తి పొందడానికి జాతీయ లోక్ అధాలత్ కక్షిదారులకు మంచి వేదికని అడ్మినిస్ట్రేషన్ జడ్జి పి. మంగకుమారి తెలిపారు. శనివారం ఏలూరు జిల్లా కోర్టులో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమానికి ముందు న్యాయసేవాసదన్ భవనంలో జాతీయ లోక్ అధాలత్ పై న్యాయ విజ్ఞాన సదస్సు ను అడ్మినిస్ట్రేషన్ జడ్జి పి. మంగకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో అడ్మినిస్ట్రేషన్ జడ్జి పి. మంగకుమారి పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలమేరకు ప్రతి మూడు నెలలకొకసారి జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుకోకుండా పరిస్థితుల ప్రభావం వల్ల కోర్టుకేసుల్లో వున్న కక్షిదారులు కోర్టు కేసునుండి విముక్తిపొంది ప్రశాంతమైన జీవనాన్ని సాగించడానికి జాతీయ లోక్ అధాలత్ ఎంతగానో తోడ్పాటు వుంటుందన్నారు. జాతీయ లోక్ అధాలత్ ద్వారా కక్షలకు పోకుండా కోర్టుకేసుల్లో ఉన్న ఇరువురి పార్టీవారు సామరస్యంతో రాజీ పడదగిన తమ కేసులను మీకు నచ్చినవిధంగా రాజీ చేయడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఎళ్లతరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బు, సమయం వృధాచేయకుండా సామరస్యదోరణిలో కేసులను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) ఐ. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అధాలత్ లో పెద్ద సంఖ్యలో కోసులు పరిష్కారానికి ముందుకు వచ్చిన

వారందరికి అభినందనలు తెలిపారు. జాతీయ లోక్ అధాలత్ ద్వారా పరిష్కరించబడిన కేసులకు అప్పీలు ఉండదని తెలిపారు. ఇరువురి పార్టీలవారు సమన్వయంతో కోర్టుకేసులకు స్వస్తి చెప్పుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జడ్జి(సీనియర్ డివిజన్) కె.కె.వి. బుల్లి కృష్ణ, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, జాతీయ లోక్ అధాలత్ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అనంతరం వాహన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి భార్యకు నష్టపరిహారం కింద నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీద్వారా రూ. 37 లక్షల నష్టపరిహారం చెక్కును అడ్మినిస్ట్రేషన్ జడ్జి పి. మంగకుమారి అందజేశారు. కార్యక్రమంలో ఐదవ అదనపు జిల్లా జి రాజేశ్వరి కక్షిదారులు, న్యాయవాదులు, బార్ అసోషియేషన్ అభినేని విజయ్ కుమార్, సుబ్బారావు,కక్షి దారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యవస్థల్లో కొరవడిన సేవలపై ప్రక్షాళన చేపడతాం: దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 29శనివారం ఉదయం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, పలు సంస్థల ప్రతినిధులు, ప్రజలు, అధికారులు, సిబ్బంది దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు...ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకు రాగా, ప్రజల కష్టాలను, సమస్యలను సవినయంగా ఆలకించిన చింతమనేని ప్రభాకర్, సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "గడచిన 5ఏళ్ళ వైసిపి అవినీతి పాలనలో నియోజక వర్గంలోని అనేక వ్యవస్థలు గాడి తప్పాయని అన్నారు. విద్య, వైద్య, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, శానిటేషన్ సహా అనేక ప్రభుత్వ రంగ వ్యవస్థలు, కార్యాలయాల్లో ఇన్నేళ్లుగా కొరవడిన ప్రజా సేవలను తిరిగి సమర్థవంతంగా అమలు చేస్తామని అందుకోసం గాడి తప్పిన పలు వ్యవస్థలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఈ ప్రభుత్వంపై ఎంతైనా ఉందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు బొప్పన సుధా, నంబూరి నాగరాజు, మాగంటి మిల్లు బాబు, లావెటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, క్లస్టర్ ఇంచర్జీలు నేతల రవి,

మంచినేని శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు మోతుకురి నాని, %చీఖీ% అధ్యక్షులు పెనుబొయిన మహేష్ యాదవ్ సహా పలువురు సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు గ్రామ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్

పాత పలనాడు బస్టాండ్ ని పునరుద్ధరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కి సిపిఐ పార్టీ విజ్ఞప్తి

పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో 29.6.2024 నరసరావుపేట పాత పల్నాడు బస్టాండ్ ను పునరుద్ధరించండి

జనసముద్రంన్యూస్, జూన్ 29, పల్నాడు జిల్లా, నర్సరావుపేట టౌన్. సిపిఐ ఆధ్వర్యంలో నర్సరావుపేట పట్టణంలోని పాత పలనాడు బస్టాండ్ సందర్శించి బస్టాండ్ ను పునరుద్ధరించాలని, అదేవిధంగా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేయాలని, గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకున్న నాధుడే లేడని, తక్షణమే పలనాడు బస్టాండ్ ని పునరుద్ధరించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు విజ్ఞప్తి చేశారు. అలాగే స్థానిక శాసనసభ్యుడు అయిన డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తక్షణమే బస్ స్టాండ్ ను పునరుద్ధరించి అక్కడ ఉన్నటువంటి చెత్తా, చెదారాన్ని తొలగించాలని, చిట్టడివిలా వ్యర్థాలతో నిండి పోయిందని వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. దానివల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, నడి సెంటర్లో మురికి డంప్‌గా తయారైందని , అక్కడ ఉన్నటువంటి రైతు బజార్ ని బాగు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ,ఎస్కే చిన్న సైదా, గోపి, ఆనంద్, శీను తదితరులు పాల్గొన్నారు .

గొర్రెల కాపరులకూ తుపాకులు లైసెన్సులు ఇవ్వాలి గుడిసె శివన్న కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గొర్రెలు, మేకల దొంగతనాలు ఎక్కువ కావడంతో వాటిని పోషించే వారికి తుపాకీ లైసెన్సులు ఇచ్చేందుకు కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించింది. అదే తరహాలో గొర్రెల కాపరులకూ తుపాకుల లైసెన్సులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకల ప్రదాన వృత్తిగా జీవనం సాగిస్తున్న కురువ కులస్థులను ఆదుకోవాలని దొంగతనాలు ఎక్కువ కావడంతో వాటిని పోషించే వారికి తుపాకీ లైసెన్సులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కురువ కులస్థులను ఆదుకోవాలని గుడిసె శివన్న కోరారు. గొర్రెలు, మేకలు కాసే సంఘాల ప్రతినిధులు, మంత్రులు, ఉన్నతాధికారులతో చర్చించి వారికి తుపాకీ లైసెన్స్‌లు ఇచ్చేందుకు తీర్మానించాలని విన్నవించారు , గొర్రెలు దొంగతనమైన వెంటనే పోలీసులు కేసులు నమోదు చేయాలని ఆదేశించాలు జారీ చేయాలని కోరారు . వలస గొర్రెలు, మేకలు కాసే వ్యక్తులపై దౌర్జన్యాలు నియంత్రణకు ప్రత్యేక చట్టాన్ని తెవాలని కోరారు . కాపలాదారులకు గుర్తింపు కార్డులూ ఇవ్వాలని , పింఛన్ మంజూరు చేయాలని వాటి ఆధారంగా ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందించాలని కోరారు. వారి పిల్లలకు వసతి పాఠశాల్లో చేరేందుకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పశువైద్యుల ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గొర్రెలు, మేకలు ఒక దగ్గర ఉండే ప్రదేశానికి పశువైద్యులు వెళ్లి చికిత్స అందించాలని అలాగే గోర్రెలు మేకలకు ఇన్సూరెన్స్ గవర్నమెంట్ కట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని గుడిసె శివన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పార్లమెంట్ లో కేంద్రమంత్రి శ్రీ నితిన్ గడ్కరి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు ఎంపీ శ్రీ పుట్టామహేష్ కుమార్

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 29
పార్లమెంట్ భవనంలో కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరి గారి కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో గడిచిన 5 సంవత్సరాలలో రోడ్డు, రహదారుల ప్రస్తుత అద్వాన పరిస్థితిని వివరిస్తూ, వాటి మరమత్తుల నిమిత్తం నిధులను మంజూరు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరడం జరిగింది. అందుకు వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.

ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల సొసైటీ చైర్మన్ రాంబాబు పిలుపు

కామేపల్లి,జనసముద్రం న్యూస్ జూన్ 29:
ప్రభుత్వ పథకాలనురైతులు సద్వినియోగం చేసుకొవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం విజయ నిర్మల కామేపల్లి సొసైటీ చైర్మన్‌గుజ్జర్లపూడి రాంబాబు పిలుపునిచ్చారు.
శనివారం కామేపల్లి సొసైటీ కార్యాలయంలో జరిగిన సహకార సంఘం జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రైతుల కోసం ఏర్పడిన సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ఎరువులు విత్తనాలు పొందాలని కోరారు. తద్వారా సహకార సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. రైతుబంధు పథకంపై రైతులు అడిగిన పలు ప్రశ్నలకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారా దేవి సహకార సంఘం సీఈఓ నాగయ్య కామేపల్లి సహకార సంఘం డైరెక్టర్లు పలువురు రైతులు పాల్గొన్నారు.

సుందరగిరి పాలకేంద్రం అధ్యక్షుడిగా పిట్టల తిరుపతి ఎన్నిక

డైరెక్టర్లుగా గండికోట చిన్నశ్రీనివాస్,ఎనగందుల శారదలు ఎన్నిక..

చిగురుమామిడి,కరీంనగర్ జిల్లా
జనసముద్రం న్యూస్ జూన్ 29:
చిగురుమామిడి మండలం సుందరగిరి కరీంనగర్ డెయిరీఅధ్యక్షుడిగాపిట్టలతిరుపతిశనివారంఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా డైరెక్టర్లు గాగండికోట చిన్నశ్రీనివాస్, ఎనగందుల శారదలు ఎన్నికయ్యారు. తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న పాల ఉత్పత్తిదారులకు,డైరెక్టర్లకు పిట్టల తిరుపతి ధన్యవాదాలు తెలియజేశారు.
అందరు సహకారంతో పాల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేస్తూ, పాల ఉత్పత్తిదారులకు మరిన్ని మెరుగైనసౌకర్యాలుకల్పించేందుకు ముందుకు వెళ్తానని అన్నారు.
పాల ఉత్పత్తిదారుల సమస్యను పరిష్కరించేందుకుకృషిచేస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి తాజా మాజీ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పాల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసి జిల్లాకు ఆదర్శంగా తీసుకురావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అప్పల మల్లయ్య,సీతా రవి,పాలకేంద్రండైరెక్టర్లు పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

సంకూరి నాగరాజు మాతృమూర్తి అంతిమయాత్రలో పాల్గొన్న బీబీనగర్ మండల నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా
జూన్.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామ మాజీ సర్పంచ్ & పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు తల్లి సంకూరి యాదమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్న బీబీనగర్ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ,మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్&ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్లు చింతల శ్రీనివాస్ రెడ్డి,పంజాల సత్తయ్య గౌడ్,సురకంటి బాల్ రెడ్డి,వివిధ గ్రామాల ఎంపీటీసీలు,బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు వివిధ పార్టీల నాయకులు.

దోమ అత్యంత ప్రమాదకమైన వ్యాధులు వస్తాయని. డాక్టర్ శశాంక్ తెలిపారు

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 29
దోమ అత్యంత ప్రమాదకరమైన కీటకమని దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల విద్యార్థుల అవగాహన కలిగి ఉండాలని స్టేట్ %ఎదీణ% అసిస్టెంట్ మలేరియా అధికారి ఎం పార్వతీశం సూచించారు స్థానిక ఏలూరు కొత్తపేట గాంధీ నగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల లో "మలేరియా వ్యతిరేక మాసోత్సవ" ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ దోమ చిన్న కీటకమైనప్పటికీ దాని ద్వారా ప్రమాదకరమైన అంటూ వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ గునియా సంక్రమిస్తాయి కాబట్టి విద్యార్థులు దోమకాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు కొత్తపేట అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శశాంక్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత ఆచరించాలని వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వలన డయేరియా, జిగట విరోచనాలు కామెర్లు టైఫాయిడ్ నులుపురుగు మొదలగు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది కాబట్టివిద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత ఆచరించాలని సూచించారు అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు మాట్లాడుతూ మనకి ఎక్కువగా హాని చేసే మలేరియా దోమ, డెంగ్యూ దోమ మన గృహాలు గృహ పరిసరాలు ఉండే మంచి నిలవ ప్రాంతాల్లో పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకసారి మంచి నీటి నిల్వ ప్రాంతాలైన తొట్టెలు డ్రమ్ములు ఓవర్ ట్యాంకులు ఎయిర్ కూలర్స్,ఫ్రిజ్ వెనకబాక్స్ క్లీన్ రుబ్బురోలు ఫ్లవర్ వాజులు పూల కుండీలు క్లీన్ చేసుకోవాలని, దోమల నిర్మూల సామాజిక బాధ్యతగా భావించాలని దానిలో విద్యార్థులు పాత్ర కీలకమనిసూచించారు PETటీచర్ అరుణ,ఇందిర మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు కలిగి జీవించాలని, ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని, వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత ఆచరించుటలోముందుఉండాలనిసూచించారుఅనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం హెల్త్ సూపర్వైజర్ మార్తమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాసరావు, రమేష్, హెడ్మాస్టర్ కృష్ణ ప్రసాద్ ఆరోగ్య కార్యకర్తలు దుర్గ, వెంకటలక్ష్మి, నార్నిమని, ఆదిలక్ష్మి రమాదేవి ఆశా కార్యకర్తలు పి దేవి, సిహెచ్ దేవి, సుమలత,మణి,అనురాధ, శివపార్వతి, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ తెలుగు మహిళలకు చింతమనేని ఆత్మీయ సత్కారం

జనసముద్రం న్యూస్
ఏలూరుజిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 29.
దెందులూరు,జూన్29: గడచిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా దెందులూరు నియోజకవర్గంలో జరిగిన చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపు కోసం కృషి చేసిన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకు చెందిన "తెలంగాణ తెలుగు మహిళల బృందం" శనివారం ఉదయం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
ఇటీవల జరిగిన ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు తెలంగాణ తెలుగు మహిళలు బృందం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా తన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కృషి చేసిన, ఖమ్మం జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు మందపల్లి రజనీ సహా తెలుగు మహిళా విభాగం నాయకులు కామా అనిత, పల్లగాని రమ్య, మోదేపల్లి రమాదేవి, వెలగపూడి విజయలక్ష్మి తదితర తెలుగు మహిళలకు పుట్టింటి కానుకను తలపించేలా పసుపు కుంకుమ, చీర వంటివి అందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేనిప్రభాకర్ వారిని ఘనంగా సత్కరించారు.
ఎన్నికల వేళ తనకోసం ఎంతో కృషి చేసిన ప్రతి తెలుగు మహిళకు ఒక అన్నలాగా ఎల్లపుడూ అండగా ఉంటాను అని, అభిమానానికి రాష్ట్ర సరిహద్దులు అడ్డుగోడలు కాలేవు అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు బొప్పన సుధా, నంబూరి నాగరాజు, మాగంటి మిల్లు బాబు, లావెటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు మోతుకురి నాని, TNSF అధ్యక్షులు పెనుబొయిన మహేష్ యాదవ్ సహా పలువురు సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు గ్రామ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన రాచకొండ కమిషనర్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 29:
రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన మహ్మద్. షర్ఫుద్దీన్ సిద్దిక్, ఎస్.ఐ కంట్రోల్ రూమ్, పి.శివ కుమార్ గౌడ్, ఏఎస్ఐ , సి సి ఆర్ బి , ఎం.కిషన్, ఏ ఆర్ హెచ్ సి 3298 సి ఏ ఆర్ అంబర్‌పేట్, టీ.విజయ బాబు, ఏ ఆర్ హెచ్ సి 3472 సి ఏ ఆర్ అంబర్‌పేట్, బి.అర్జున్ కుమార్, స్కావెంజర్, సి ఏ ఆర్ అంబర్‌పేట్ లకు సీపీతనకార్యాలయంలోసన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చేవిధంగాతగినచర్యలుతీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పి.ఇందిర, డీసీపీ అడ్మిన్, , శ్రీధర్ రెడ్డి, ఎసిపి స్పెషల్ బ్రాంచ్, అకౌంట్స్ అధికారి ప్రదీప్ కుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చీకటి పడితే మందుబాబుల మకాం ప్రభుత్వ పాఠశాలే..!!

- చిత్తుగా తాగేసి చిందులు వేస్తున్నా మందుబాబులు..
- లోపం ప్రభుత్వ నిదా..? లేక అధికారులదా...!?
- ఆందోళనలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు..

జనసముద్రం న్యూస్ జూన్ 29
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ఆరంభం అయింది. అయితే ఈ సర్కార్ స్కూల్లో సవా లక్ష సమస్యలకు వేదికగా నిలిచాయి, పాలకులు పట్టించుకోరు, అధికారులు కనికరించరు. సరైన మౌలిక వసతులు ఉండవు, పాఠశాలలో తిష్ట వేసిన సమస్యలుతో విద్యార్థులు ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. ఇదిలా ఉంటే మండలం పరిధిలోని గంధంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిత్యం ఎంతో భక్తిశ్రద్ధలతో విద్యాభ్యాసం జరుగుతుంటే కొంతమంది మందుబాబులు పాఠశాలను అడ్డాగా చేసుకొని, చిత్తుగా తాగేసి పాఠశాల ఆవరణను మొత్తం అపరిశుభ్రం చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి వేళల్లో మందుబాబులు పాఠశాలకు వచ్చి మద్యం సేవించి సీసాలు, చెత్తను అక్కడే విడిచిపెట్టి వెళ్లిపోతున్నారు. దీంతో పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థులకు ఉదయమే ఇలాంటివివారికి ప్రత్యక్షం అవడంతో విద్యార్థులంతా ఒక్కసారిగా నిర్గంత పోయారు. విద్యార్థులు ప్రతిరోజు క్రీడలు ఆడుకునేందుకు నెలువైన పాఠశాల మైదానంలో ఉన్న తాగి పడేసిన ఖాళీ సీసాలు, సిగిరెట్ ముక్కలు, అంబర్,గుట్కాకవర్లు ప్రత్యక్షం అవడంతోభయాందోళనకుగురై ఆటలాడుకోవడానికి తీవ్రమైన అవస్థలు పడుతున్నారు.
తాగి పడేసిన మద్యం సీసాలను అక్కడే ముక్కలు ముక్కలుగా,పగులగొట్టి వేస్తుండటంతో పాఠశాలకి వస్తున్న విద్యార్థులు చదువుల తల్లి పాఠశాల పరిస్థితిని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నిలయమైన పాఠశాల అనే కనీస స్పృహ లేకుండా, పాఠశాలలో చిత్తుగా తాగుతూ, సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్న, కొందరి మందుబాబుల హీనబుద్ధి, మాత్రం మారడం లేదు..
ఇదే విషయం తెలుసుకున్న, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, మందుబాబుల వికృతి చేష్టలు చూస్తుంటే తమ పిల్లల భవితవ్యం ఏమైపోతుందనే అభద్రతాభావం వారిలో మెండుకుంది,ఇలాంటి వారి వల్ల బుద్ధిగా చదువుకునే విద్యార్థిని విద్యార్థులు కూడా చెడు వ్యసనాలకు అలవాటు అయ్యే ప్రమాదం ఉందని తమ పిల్లలను ఇలాంటి ప్రతికూల పరిస్థితులు ఉన్న పాఠశాలలకు పంపాలా లేదా అనే సందిగ్ధఅవస్థలో పడ్డారు. అంతగా తాగాలనుకుంటే మందు బాధితుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైన్ షాపులలో తాగాలి లేదా,మద్యం దుకాణాలకు అనుబంధంగా మద్యం సేవించేందుకు ఏర్పాటుచేసిన షెడ్లలో తాగాలి తప్ప ఇలాంటివిఎందుకుచేస్తున్నారని వారు మండిపడ్డారు. గతంలో మందుబాబులకు ప్రత్యేకంగా షెడ్లు ఉండేవి. మందుబాబులు దుకాణాల్లో కొనుగోలు చేసుకుని పక్కన ఉన్న షెడ్లలో మద్యం సేవించేవారు. ప్రస్తుతం దుకాణాల్లో మద్యం సేవించేందుకు ఎటువంటి సదుపాయం లేదు. దీంతో సాయంత్రమైతే చాలు మండల కేంద్రానికి చెందిన మందుబాబులు మద్యం కొనుగోలు చేసుకుని ప్రభుత్వ పాఠశాల వద్దకు వస్తూ. మద్యం సేవించి సీసాలు, కంపుగొట్టే ప్లాస్టిక్ కవర్ల వ్యర్థాలను పాఠశాల ఆవరణంలోనే వదిలేసి వెళ్లిపోతున్నారు. కొంతమందిఆకతాయిలుసీసాలనుపగులగొట్టేస్తున్నారు. మరికొంత మంది మద్యం మత్తులో మందుబాబులు పాఠశాల గదులలోని కిటికీలను తలుపులను పలగొడుతూ తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. నిత్యం ఇదే తంతుగా కొనసాగిస్తూ పాఠశాలలో మద్యం సేవిస్తున్న మందు బాబులా ఆట కట్టించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,
మందుబాబులను నియంత్రించేందుకు పోలీసులు గట్టి నిఘా వేసి పాఠశాలలో మద్యం సేవిస్తున్న మందుబాబులపై కఠిన చర్యలు తీసుకోవాలని పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలా గలీజుగా చేస్తున్న మందుబాబులకు తగిన బుద్ధి చెప్పాలని పోలీసు శాఖ వారిని ప్రాధేయ పడుతున్న పిల్లల తల్లిదండ్రులు

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం:

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వీడియో కాన్ఫరెన్స్ లో పెన్షన్ల పంపిణీ ఏర్పాట్లను తెలియజేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి.

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్.జూన్.29.

ఏలూరు జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి చెప్పారు. జులై, 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ సచివాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏర్పాట్లను సీఎస్ కు కలెక్టర్ వెట్రి సెల్వి తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ జిల్లాలో జులై 1 వ తేదీ ఉదయం 6 గంటల నుండే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని, 1వ తేదీనే 90 నుండి 95 శాతం మేర పెన్షన్లు పంపిణీకి చర్యలు తీసుకున్నామన్నారు. పెన్షన్ల పెన్షన్ల పంపిణీకి గ్రామ/వార్డ్ సచివాలయ సిబ్బంది

సేవలనువినియోగిస్తున్నామని, అదనపు సిబ్బందిగా వివిధ శాఖలలోని జూనియర్ అసిస్టెంట్, తదితర సిబ్బంది సేవలు వినియోగిస్తున్నామన్నారు. అందుకు సంబందించిన యంత్ర పరికరాలను సిబ్బందికి అందించడం జరిగిందని, అదనపు సిబ్బందికి బయో మెట్రిక్ యంత్ర పరికరం వినియోగంపై శిక్షణ అందించడం జరిగిందన్నారు. గిరిజన మండలాల్లో పెన్షన్ల పంపిణీకి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని ఎటువంటి అలసత్వం లేకుండా నిర్వహించాలన్నారు. జులై, 1వ తేదీ ఉదయం 6 గంటలకు పెన్షన్ పంపిణీ నమోదు కావాలన్నారు. మొదటి రోజే 90 నుండి 95 శాతం మేరకు పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. పెన్షన్ పంపిణీ అనంతరం పెన్షనర్లను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు లేఖను కూడా పెన్షనర్లకు అందించాలన్నారు.

జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారి ఆర్. విజయరాజు, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, ఎల్డిఎం నీలాద్రి, ప్రభృతులు పాల్గొన్నారు.

సినీనటి తమన్నా పాఠాన్ని తొలగించాలి.

గొప్ప మహిళల జీవిత గాథలు పాఠ్యాంశంగా లిఖించాలి.

జనసముద్రం జమ్మికుంట
(టౌన్)ప్రతినిధి: 29 జూన్

కర్ణాటక రాష్ట్రం హెబ్బాలాలోని ఓ ప్రైవేటు స్కూలు ఏడవ తరగతి పాఠ్యాంశంలో సినీ నటి తమన్నా భాటియా గురించిన పాఠాన్ని చేర్చడం వివాదం రేపింది.సింధ్ విభజన తర్వాత భారతీయుల జీవితం అనే హెడ్డింగ్ తో సింధీ కమ్యూనిటీకి సంబంధించిన లెసన్(పాఠం) లో తమన్నా భాటియా గురించి పాఠ్యాంశంగా చేర్చారు.

ఇది అసంబద్ధం.,అనవసరం అని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

దీనిపై కర్ణాటకలోని అసోసియేటెడ్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ (కే.ఏ.ఎం.ఎస్) కు ఫిర్యాదు చేశారు. ఎంక్వైరీ చేపట్టిన కే.ఏ.ఎం.ఏస్ ఈ విషయంపై స్కూల్, సీబీఎస్ఈ బోర్డుని వివరణ కోరింది. స్కూల్ మేనేజ్ మెంట్ ఈ విషయంపై ఇంకా స్పందించలేదు.

తమన్నా భాటియా నటించిన కొన్ని సినిమాలు విద్యార్థులకు సూటబుల్ కావు. ఆమె గురించి లెసన్స్ లో పాఠ్యాంశంగా చేర్చడం సరైనది కాదని పలువురు సామాజిక కార్యకర్తలు,సామాజిక విశ్లేషకులు,మహిళా సంఘాలు, మేధావి వర్గాలు అభిప్రాయపడుతున్నారు.

తమన్నా వేశ ధారణ తోనే విద్యార్థులు పెడదారిన పట్టే అవకాశాలు మెండుగా ఉండడంతో ఈ విషయం తెరపై వివాదం రేపింది.

సింధీ కమ్యూనిటీ లో విజయవంతమైన వ్యక్తులు ఎంతో మంది ఉన్నారు. మహిళలలో ఎంతోమంది పోరాట యోధులు ఉన్నారని వారి జీవిత గాథలను చరిత్ర రూపంలో పాఠ్యాంశంగా లిఖించి విద్యార్థులకు అందజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తల్లి దండ్రులు, సామాజిక విశ్లేషకులు, మహిళా సంఘాలు,సామాజిక కార్యకర్తలు, మేధావి వర్గాలు నాయకులు కోరుతున్నారు.

ఆర్ఆర్ టు డేంజర్ జోన్ లో బినామీల పేరుతో ఇండ్లు

కాదు కాదు ఆర్ఆర్ టు వాసులే.. మా వాళ్లే.. అంటున్న స్థానికులు..

అన్నమయ్య జిల్లా ఇంచార్జ్
జూన్ 29 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఆర్ఆర్ సెంటర్ 2 నిర్వాసికులను తరలించేదానికి 2012లో 348 కుటుంబాలకు అవార్డు పాస్ చేసి డబ్బులు నిర్వాసితులకు ఇవ్వడం జరిగినది అనంతరం ఆర్ఆర్ 2 నివాసం ఉంటున్న డేంజర్ జోన్ బాధితులకు ఇంటి స్థలాలు ఇవ్వడంలో గత ప్రభుత్వంలో వైపల్యం చెందిన కారణంగామళ్లీ మళ్లీ 2024 లో 348 కుటుంబాలు మరియు 18 కుటుంబాలు కలిపి డేంజర్ జోనుగా సర్వే చేయడం జరిగింది మరియు ప్రస్తుతం 45 కోట్లు రూపాయలు ఎస్టిమేషన్ వేసి పంపిణీ చేసేదానికి సిద్ధమైంది అని ఆర్ఎంబి వాళ్లు చెప్తున్నట్లు వినికిడి అంతేకాకుండా ప్రస్తుతం ఉంటున్న ఆర్ఆర్ 2 డేంజర్ జోన్ వాసులు వాళ్లకి

ఇస్తున్నటువంటి ప్యాకేజీ విషయాలలో వాళ్ళ ఇంటి అమౌంట్ విషయంలో బాధ్యతలకు త్వరగా అందించాలని ఒకపక్క ఏపిఎండిసో వారు మరియు రెవెన్యూ వారు కలిసి వాళ్లకు రావలసిన డబ్బులని సిద్ధం చేసినట్లు తెలుపుతున్నది ప్రస్తుతం జాయింట్ కలెక్టర్ ఇన్స్పెక్షన్ లో అక్రమ కట్టడాలు కట్టారని మరియు కడుతున్నారని తమ దృష్టికి పోగా అక్రమ కట్టడాలు కొందురు గ్రామ పెద్దలు ప్రోత్సాహముతో కుందురు మరియు గ్రామ పెద్దమనుషులను చెప్పుకునే వారు బయటి వారిని బినామీలుగా పెట్టుకుని అక్కడ ఇల్లులు నిర్మిస్తుంటే అవి అక్కడ అక్రమ కష్టడాలని ఏపీఎండిసి సిబ్బంది మరియు ఎస్పీఎఫ్ పోలీస్ సిబ్బంది వారు కలిసి అడ్డుకుంటే ఆ గ్రామంలో పెద్దమనుషులు అని చెప్పుకునే చలామణి అయ్యేవారు వాళ్లకు మా అధికార పార్టీకే అడ్డుస్తారా అడ్డొస్తారా అని ఆఫీసర్లనే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు కార్మికులు కార్మికులు ఆడుతున్నారు ప్యాకేజీలకు అధికార పార్టీ పెద్దల పైకి ఆగ్రహ వ్యక్తంతో నిర్వాసితులు వ్యక్తం చేస్తున్నారు

అనంతరాజుపేట పంచాయతీలో భర్త ఉండగానే, ఒంటరి మహిళ అని.. పింఛన్లు ఇవ్వడం

ఇటువంటి దారుణాలకు ఒడిగట్టిన.. ఆఫీసర్లను సస్పెండ్ చేయాలంటూ చెప్పుకొస్తున్న భర్త

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి
జూన్ 29 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో అనంతరాజుపేట పంచాయతీలో భర్త బతికుండగానే 2020 నుంచి ఒంటరి మహిళ అని సృష్టించి పెన్షన్ తెప్పించడం జరిగినది.

భర్త మరియు భార్య వాళ్ల పిల్లలు ఉన్నా కూడా ఒంటరి మహిళ అని పేపర్లు సృష్టించి పెన్షన్లు తిప్పడం జరిగినది.

ఇటువంటి వాటికి మూలపురుషుడైనటువంటి విలేజ్ సెక్రటరీ, మరియు ఎమ్మార్వో, ఎండిఓ, ఎంత ముడుపులు తీసుకుని ఇటువంటి పనులకు ప్రోత్సాహిస్తున్నారో తెలియడం లేదని పొగిలి

సుబ్రమణ్యం రెడ్డి చెప్పడం జరిగినది తన భార్య అయినటువంటి పొగిలి అంజనమ్మ వారి కుమారులు పొగలి కిరణ్ రెడ్డి మరియు పొగలి నితిన్ రెడ్డి ఇద్దరు పిల్లలు ఉన్నారు అయినను నా భార్యకు ఒంటరి మహిళ అని పెన్షన్ ఏ విధంగా ఇస్తున్నారో చెప్పాలి అంటూ చెప్పుకొచ్చారు అంతేకాక అనంతరాజుపేట పంచాయతీలో మొగుడు బతికుండగా భారీకి పెన్షన్లు ఇవ్వడం ఎంత మాత్రం సమంజసం అంటూ విలేకరులను నిలదీయడం జరిగినది అంతేకాక అనంతరాజుపేట పంచాయతీలో పదుల సంఖ్యలో ఇటువంటి దారుణాలు జరిగుండాయి వీటిని మీరే బయటకు తీయండి ఇటువంటి దారుణానికి ఒడిగట్టిన వారిని సస్పెండ్ అయ్యే వరకు వదలకూడదు అంటూ చెప్పుకొచ్చారు

రాజీ మార్గమే రాజ్య మార్గం

ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దీపా

కామేపల్లి జనసముద్రం జూన్ 29:

కేసుల్లో కాజీపేట రాజీపడటమే రాజ్యమార్గమని ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే దీపా అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు కామేపల్లి మండల కేంద్రంలో లోక్ అదాలత్ మొబైల్ కోర్ట్ నిర్వహించారు. మండలంలోనిపండితాపురం గ్రామానికి చెందిన బాదవత్ సర్వన్, బాదవత్ లక్ష్మా 2021 లో గొడవపడి కొట్లాడుకొగా ఇరువురి పై కామేపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది అట్టి కేసులో వారు మేజిస్ట్రేట్ సమక్షంలో రాజీ పడ్డారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది ఏపీపీ వి నర్సయ్య, సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుపతి రెడ్డి,యస్.ఐప్రవీణ్‌కుమార్,కోర్టుసూపరింటెండెంట్ మొగిలి వెంకటేశ్వర్లు ,లీగల్ ఎయిడ్ రిప్రెసెంట్ లలిత , కోర్టు కానిస్టేబుల్ రమేష్ స్టేషన్ సిబ్బంది J.రవి,ఆదినారాయణ,రఫిద్దీన్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జోకూరి కనకమ్మ మృతి గ్రామానికి తీరని లోటు

మునగాల,జనసముద్రంన్యూస్,ప్రతినిధిజూన్ 29:

మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జూకూరి కనకమ్మ మృతి గ్రామానికి తీరనిలోటని పలువురు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు అన్నారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన కనకమ్మ దశదినకర్మ సందర్భంగా శనివారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కలకోవ గ్రామ అభివృద్ధి కోసం కనకమ్మ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. సేవ దృక్పథంలో ఆమెతోపాటు కుటుంబ సభ్యులు కూడా చేసిన సేవ గ్రామాల్లో మరులైందన్నారు. ఈ సందర్భంగా చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, బిఆర్ఎస్

నాయకులు ఎస్ అజయ్ కుమార్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బురి శ్రీరాములు, సుంకర రమేష్ బాబు, సామాజిక కార్యకర్త గంగం సైదులు, గుండు లింగారావ్, చెవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ జూన్ 29:

తొర్రూర్ మండలంలోని ఖానాపురం గ్రామం వాస్తవ్యులు గదరబోయాన సంతోష్ గారి అమ్మగారు అమ్మయమ్మ గారు అనారోగ్యంతో మృతిచెందినారు అది తెలుసుకున్న పూర్వ విద్యార్థులు,

తనతో బాల్యంలో చదివిన స్నేహితులు కష్టంలో ఉన్న స్నేహితునికి ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు. గత 20 సంవత్సరాల తరువాత స్నేహితునికి ఆర్థిక సహాయం అందించినారు.

ఏడో తరగతి వరకు తమతో కలిసి చదువుకున్న గదరబోనా సంతోష్ గారి అమ్మగారు అనారోగ్యంతో మృతి చెందినది కావున వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. అమ్మాపురం గ్రామంలో హైస్కూల్లో విద్యాలయంలో 2005-2006 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి చదివినారు. నిజమైన స్నేహితులు అంటే తోటి స్నేహితులకు ఆపద వచ్చింది అంటే అర క్షణం కూడా ఆగరు వెంటనే స్పందించి సహాయం చేస్తారు. స్నేహానికి ఉన్న విలువ వెంటనే చాటుకున్నారు. ఇందులో బాల్యమిత్రుల బృందం సభ్యులు పాక మురళి. పాక శ్రీకాంత్. గదరబోన సతీష్. బొడ్డుపల్లి సురేష్. గుంటుక సురేష్ . పంజాల సంతోష్. చీకటి హరీష్. చీకటి దిలీప్. ఎస్.కె యాకుబ్ . షేక్ కాజా. గంధం కృష్ణ . కళ్యాణి మహేష్. బురుగు మహేష్. పెగడ అంబిక . ప్రవీణ్ శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

గాగిరెడ్డిపల్లె పాలకేంద్రం అధ్యక్షుడిగా మంద భూమయ్య

- డైరెక్టర్లుగా వేల్పుల ఐలయ్య, దారవేణిసదానందం..

- నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ సన్నీళ్ల వెంకటేష్..

చిగురుమామిడి,జనసముద్రం న్యూస్,జూన్ 29:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామ కరీంనగర్ అధ్యక్షుడిగా మంద భూమయ్య శనివారం ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా వేల్పుల ఐలయ్య దారవేణి సదానందం నూతనంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా మంద భూమయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను అధ్యక్షులు ఎన్నుకున్నందుకు డైరెక్టర్లకు పాల ఉత్పత్తిదారులకు ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సహకారంతో పాలకేంద్రాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు.పాలకేంద్రం కమిటీకి గ్రామ తాజామాజీ సర్పంచ్ సన్నీళ్ల వెంకటేష్ శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

అందరూ ఐక్యతగా ఉంటూ పాలకేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని,వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను పెంచుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని పాల ఉత్పత్తిదారులకు మాజీ సర్పంచ్ వెంకటేష్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మంద చంద్రయ్య,మంద శ్రీధర్,సింగిరెడ్డి రవీందర్ రెడ్డి,చేన్నవేణి మల్లయ్య, ఎడ్ల సత్తయ్య పటేల్,మంద కొమురయ్య,కల్వల సంపత్ రెడ్డి,పాలకేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

మాచర్ల నుండి శ్రీశైలం వెళ్లే బస్ సమయం లో స్వల్ప మార్పు : డియం.ఆర్.పిచ్చయ్య

జనసముద్రంన్యూస్, జూన్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల.

యావన్మంది మాచర్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది 08.02.2024 నుండి ప్రఖ్యాత శైవక్షేత్రం అయిన శ్రీశైలం నకు ప్రత్యేక పల్లె వెలుగు బస్సును పిడుగురాళ్ల నుండి ఏర్పాటు చేసిన బస్సుకు ప్రయాణీకుల నుండి సరియైన ఆదరణ లేనందున ఆ బస్ బయలుదేరే సమయం 01.07.2024 నుండి మార్చడమైనది.

ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 6గం.లకు మాచర్ల బస్టాండ్ లో బయలుదేరి శ్రీశైలంకి ఉ.11.15 ని.లకు చేరుకుంటుంది . తిరిగి మళ్లీ అరగంట తర్వాత అంటే ఉ.11.45 ని.లకు శ్రీశైలం నుండి బయలుదేరి దోర్నాల, కుంట , యర్రగొండపాలెం , వెల్దుర్తి , మాచర్ల , గురజాల , రెంటచింతల , దాచేపల్లి మీదుగా ప్రయాణించి రాత్రి 7గం.30ని.లకు పిడుగురాళ్ల చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలిపారు . కావున మాచర్ల, రెంటచింతల, గురజాల మరియు దాచేపల్లి మండలాలలోని ప్రజలు మరి ముఖ్యంగా శైవ భక్తులు ఈ బస్సు సేవలను వినియోగించుకొని, శ్రీశైల మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకొని ఆ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య తెలియజేశారు .

అక్రమ మద్యం, గంజాయి నియంత్రణపై మరింత పటిష్ఠమైన చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సెబ్ అధికారులకు కలెక్టర్ హితవు.

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జూన్ 29.

ఏలూరు, .జిల్లాలో నాటుసారా, గంజాయి నియంత్రణపై పూర్తిస్థాయిలో నిఘావుంచి అటువంటి చర్యలకు పాల్పడే వారిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి సెబ్ అధికారులకు సూచించారు.

శనివారం స్థానిక కలెక్టరేట్ లో సెబ్ జాయింట్ డైరెక్టర్ యన్. సూర్యచంద్రరావు, వారి సిబ్బంది, జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్విని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా, వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయనే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అటువంటి చర్యలకు పాల్పడే వారిని నియంత్రించాలని సూచించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

ఏలూరు జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ

జన సముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్.జూన్.29

కలెక్టర్ వచ్చిన కొద్ది రోజులలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి రెండుసార్లు ఆకస్మికంగా తనికి చెయ్యడం జరిగినది.అక్కడ ఉన్న డాక్టర్లను ఆసుపత్రి లో విషయములు అన్ని తెలుసుకొని వారికి తగుచూచనలు ఇచ్చారు. రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్యం అందించాలని కోరారు. అలాగే జిల్లాలో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు మనము కలిసి చేద్దాం అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే జిల్లా కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే. బడేటి రాధ కృష్ణయ్య ఏలూరు కార్పొరేషన్ లో కొన్ని సమస్యలు తీసుకువెళ్లారు

అవి విన్న కలక్టర్ త్వరలోనే వాటి అభివృద్ధి పనులు జరిగేలా చూస్తామని మాట ఇచ్చారు.

ఎమ్మెల్యే జూలకంటి ని కలిసిన గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్స్

జనసముద్రంన్యూస్, జూన్ 29 పల్నాడు జిల్లా, వెల్దుర్తి. పల్నాడు జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ టీచర్స్ (సి.ఆర్.ఐ.ఎస్), రాష్ట్ర యూనియన్ సెక్రటరీ గిరిజా రాణి, ఉమెన్ సెక్రటరీ పుణ్యవతి గౌరవనీయులైన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని వెల్దుర్తి లోని క్యాంపు కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు కాంట్రాక్ట్ టీచర్స్ సమస్యలైన ఉద్యోగ భద్రత, డిఎస్సీ 2024లో సి.ఆర్.టి పోస్ట్ లను కలపకుండా రెగ్యులరైజేషన్ గురించి విన్నవించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పై సమస్యలకు సానుకూలంగా స్పందించి వారి యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

దేశ చరిత్రలో మొదటిసారి ముఖ్యమంత్రి పింఛన్లు పంపిణీ

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 29
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ తాడేపల్లి మండలంలోని పెనుమాక గ్రామమునందు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయనున్నారు దేశ చరిత్రలో ఓ ముఖ్యమంత్రి ఇలా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం ఇది మొదట ఇప్పటికే ఆ గ్రామములో పెన్షన్ల పంపిణీ జాబితాను అధికారులు రూపొందించారు
రేపు 01/07/2024 సోమవారం గ్రామ సచివాలయ ఉద్యోగులు పెన్షన్లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించి ఉన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఉదయం 6 గంటల నుండి రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు పెన్షన్లు పంపిణీ చేయనున్నారు ఇందులో ప్రత్యేకత ఆంధ్రప్రదేశ్లోని తాడేపల్లి మండలం పెనుపాక గ్రామమునందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయనున్నారు.

మా గ్రామానికి రోడ్డు తాగునీటి సమస్య తీర్చండి

రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్ జూన్ 29
ఆంధ్రప్రదేశ్,అన్నమయ్యజిల్లా,రైల్వేకోడూరు

నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం
మండల పరిధిలోని జీవీపురం దళితవాడ గ్రామస్తులు రాత్రి రైల్వేకోడూర్తెలుగుదేశంపార్టీఇంచార్జ్ముక్కారూపానంద రెడ్డి ని రైల్వే కోడూర్ కూటమి ఎమ్మెల్యే అరవ్ శ్రీధర్ నీ కలిసి శాలువాతో సన్మానించారు అనంతరం జీవిపురం దళితవాడ గ్రామంలో రోడ్డు తాగునీటి సమస్యపై చర్చించడం జరిగింది రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ మీ గ్రామ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అన్ని విధాల అండగా ఉండి మీ సమస్యలు తీరుస్తానని ఆయన హామీ ఇచ్చారు తెలుగుదేశం పార్టీ గాదెల గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

నేను బడికి పోతా అవగహన ర్యాలీ

జనసముద్రంన్యూస్:బిక్కవోలు, జూన్:29
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాసరెడ్డి సారధ్యంలో విద్యార్థులచే నేను బడికి పోతా అవగాహన ర్యాలీ పందలపాక పురవీధులలో నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష అభియాన్ సూచనలతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా బడి బయట పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.
విద్యార్థులు పెద్దలు పనికి, పిల్లలు బడికి మనబడి మన గుడి అనే నినాదాలతో గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు, పి ఎం సి చైర్మన్ గొలుగూరి నాగిరెడ్డి, వ్యాయామదర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు టి జయ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

వచ్చే వార్షిక సంవత్సరానికల్లా....గుడివాడ ప్రజలకు ట్యాంకర్లతో పని లేకుండా సురక్షిత త్రాగునీరు అందిస్తాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- పురపాలక సంఘ హెడ్ వాటర్ వర్క్స్ లో పర్యటించిన ఎమ్మెల్యే రాము...
- వాటర్ వర్క్స్ లో సమస్యల పరిష్కారానికి.... గ్రీన్ ఛానల్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి .జూన్.29.

గుడివాడ పట్టణం పెద ఎరుకుపాడులోని పురపాలక సంఘ హెడ్ వాటర్ వర్క్స్ లో అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం పర్యటించారు....
ముందుగా వాటర్ వర్క్స్ లోని 11 ఎం.ఎల్.డి. ప్లాంట్....క్లియర్ వాటర్ ఛాంబర్స్....ఫిల్టర్ బెడ్లు... కెమికల్ ల్యాబ్ లను ఎమ్మెల్యే పరిశీలించారు. పంపు హౌస్ మరియు ఇంజిన్స్ వాటి పనితీరును అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు.
అనంతరం కోటిన్నర నిధులతో నిర్మితమవుతున్న 12ఎం.ఎల్.డి ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు.... పాత చెరువుకు గండి పడిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే రాము పరిశీలించారు. 12ఎం.ఎల్.డి ప్లాంట్ నిర్మాణ పనులు ఆలస్యం, పాత చెరువు గండి, ఇతర సమస్యలపై గ్రీన్ ఛానల్ ఎండి రాజశేఖర్ తో ... ఎమ్మెల్యే రాము ఫోన్లో మాట్లాడారు. పురపాలక శాఖ మంత్రితో తాను వ్యక్తిగతంగా మాట్లాడతానని.... ప్రజల నీటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని గుడివాడలోని

వాటర్ వర్క్స్ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని గ్రీన్ ఛానల్ ఎండికు, ఎమ్మెల్యే రాము చెప్పారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ 2021లో పాత చెరువుకు గండి పడితే... కనీసం గండిని పూడ్చేందుకు గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఎమ్మెల్యే రాము ఆగ్రహం వ్యక్తం చేశారు.
పాత చెరువు గండి పూడ్చి ఉంటే. కొత్తచెరువుతో కలుపుకొని 90రోజులకు సరిపడా నీటి నిల్వలతో... .ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు వచ్చేది కాదని ఎమ్మెల్యే రాము అన్నారు. గత ప్రభుత్వ చేతకానితనంపై మాట్లాడటం అనవసరమని.... చెరువుకి గండి పూడ్చడంతోపాటు....
చెరువు చుట్టూ రివిట్ మెంట్ ఏర్పాటు.... పాత, కొత్త చెరువులపై జంగిల్ క్లియరెన్స్ పనులను ఐదు నెలల్లో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే రాము ప్రకటించారు. గుడివాడ టౌన్ తో పాటుగా...టిడ్కో కాలనీ....శివారు కాలనీలకు ట్యాంకర్ల అవసరం లేకుండా మున్సిపల్ ట్యాపుల ద్వారా త్రాగునీరు అందించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించామని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. సమస్యలను ఒక్కరోజులో పరిష్కరించలేమని.... గుడివాడ చుట్టుపక్కల 21 గ్రామాల్లో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమవుతుందని... నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే సిస్టం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. ఖజానా ఖాళీ అయినప్పటికీ.... ఉన్న కొద్దిపాటి వనరులతో ముందుకు వెళుతున్నామన్నారు. గుడివాడ ప్రగతి కోసం తాము చేస్తున్న కృషిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు.
ఎమ్మెల్యే రాము పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ ఎం.ఈ.విజయదుర్గ, డి.ఈలు ప్రవీణ్, రాజు, ఏఈ ప్రభాకర్, పలువురు టిడిపి నాయకులు, స్థానిక రైతులు, వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అవ్వ,తాత జరభద్రం 1వ తేదీ మీ గుమ్మం వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తాం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ నియోజకవర్గ పరిధిలోని.....పెన్షన్ లబ్ధిదారులకు.... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బహిరంగ లేఖ
- గుడివాడ నియోజకవర్గ పరిధిలోని 28వేల, 888మంది లబ్ధిదారులకు..... ఇళ్ల వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించే బాధ్యత నాది

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి .జూన్.29.

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ నారా చంద్రబాబునాయుడు అవ్వ,తాతలకు పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు 7వేల రూపాయలను ఈనెల 1వ తేదీన పంపిణీ చేస్తున్నారని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. చంద్రబాబు నిబద్ధత అంటే ఏంటో రాష్ట్ర ప్రజలకు మరోసారి తెలిసింది. పెంచిన పెన్షన్ నగదు అవ్వ, తాతలతో పాటుగా

ప్రతి ఒక్క లబ్ధిదారుడి గుమ్మం వద్దకే వచ్చి అందించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది... కనుక అవగాహన లేమితో ప్రస్తుత వర్షాకాలంలో సచివాలయాలకు వెళ్లి లబ్ధిదారులు ఎవరు ఇబ్బంది పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.
గుడివాడ నియోజకవర్గ పరిధిలోని 28వేల, 888మంది లబ్ధిదారులకు.....ఇంటింటికి వచ్చి పెన్షన్ నగదు అందించేలా అన్ని చర్యలు తీసుకున్నాం. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి వేడుకల్లో స్వయంగా నేనే పాల్గొంటున్నా..... పెన్షన్ పంపిణీ పూర్తయ్యే వరకు పర్యవేక్షిస్తాను.అవ్వ,తాతలు మరియు ప్రజలందరి మోములో చిరునవ్వుకే కష్టపడుతున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు
ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ .ఎమ్మెల్యేగా నాపై...ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై అవ్వ,తాతలతో పాటుగా ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నాను..
లిగమనిక: అనివార్య కారణాలవల్ల ఒకటో తేదీ సోమవారం పెన్షన్ తీసుకోలేని లబ్ధిదారులకు.... రెండో తేదీ మంగళవారం అందజేస్తాం.... బయటి ప్రాంతాల్లో ఉండి చదువుకునే దివ్యాంగ విద్యార్థులకు డీబీటీ ద్వారా వారి అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందిగుడివాడ అభివృద్ధి.... ప్రజల శ్రేయస్సుకే.... నిరంతరం పరితపించే....

బిక్కవోలు వర్కింగ్ జర్నలిస్టు ప్రెస్ కబ్ల్ యూనియన్ సమావేశం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,జూన్:29
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం బాబా ఆలయం కళ్యాణ మండపంలో బిక్కవోలు మండల వర్కింగ్ జర్నలిస్టు ప్రెస్ కబ్ల్ యూనియన్ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశం ప్రెస్ కబ్ల్ యూనియన్ అధ్యక్షులు అశోక్ అధ్యక్షతన యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.ఈ సమావేశంలో వివిధ అంశాలు చర్చించారు.ముఖ్యంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లా ఉంటూ అటు ప్రభుత్వ పథకాలు,

ఇటు ప్రజాసమస్యలు పై నాయకులు,అధికారులుకు ఎప్పటికప్పుడు సమన్వయ పరిచే విధంగా ముఖ్య భూమిక పోషించాలి.ప్రభుత్వ అందించే వివిధ పథకాల సమాచారాలు ప్రజలుకు తెలియజేయాలని అన్నారు.అలాగే బిక్కవోలు వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ లో ఉండే సభ్యులు అందరూ కూడా ఒక యూనిటిగా ప్రజా సమస్యలు పై ప్రభుత్వానికి అధికారులు తెలియపరిచే పరిష్కారం చూపించే మార్గదర్శకులుగా ఉంటాముని,సూమారు 30మంది సభ్యులుతో యూనియన్ ఏర్పడిందని అలాగే జర్నలిస్టులుగా ఉన్న ప్రతి ఒక్కరి పేరు,ఫోన్ నెంబర్ బిక్కవోలు ప్రెస్ కబ్ల్ లో ప్రదర్శించడం జరుగుతుందని ప్రజలు ఏమైన సమస్యలు ఉంటే వారికిసమాచారంఇవ్వవచ్చును అని తెలియజేసారు.

జులై,1వ ఎన్టీఆర్ పెన్షన్ 2. 68 వేల మంది లబ్ధిదారులకు రూ.182. 73 పంపిణీ

-1వ తేదీ ఉదయం 6 గంటల నుండే పెన్షన్ల పంపిణీ ప్రారంభం
-జులై,1వ తేదీనే నూరుశాతం పెన్షన్ల పంపిణీకి కృషి - జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి

జనసంద్రుని న్యూస్
ఏలూరుజిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 29

ఏలూరు, జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను జులై, 1 వ తేదీన 2 లక్షల 68 వేల 353 మందికి 182. 73 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి చెప్పారు. కలెక్టరేట్ లో శనివారం ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ వివరాలను పాత్రికేయుల సమావేశంలో తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ జులై, 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మొదటిరోజే నూరు శాతం పెన్షన్ల పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పెన్షన్లను లబ్ధిదారుల ఇంటింటికీ గ్రామ/వార్డ్ సచివాలయాలు సిబ్బంది వెళ్లి అందజేస్తారన్నారు. ఒకొక్క సిబ్బంది 50 మందికి పెన్షన్ పంపిణీ చేస్తారన్నారు. ఇందుకోసం 4539 మంది సచివాలయ సిబ్బందితో పాటు, 826 మంది వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులను కేటాయించడం

జరిగిందన్నారు. పెన్షన్ల మొత్తాన్ని ఇప్పటికే బ్యాంకుల నుండి తీసుకోవడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాలలో పెన్షన్ల పంపిణీపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. పెన్షన్లదారులకు పెన్షన్ తో పాటు పెన్షన్ రసీదు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పెన్షన్దారులను ఉద్దేశించిన ముద్రించిన లేఖను అందిస్తారన్నారు. జులై, 1 వ తేదీ ఉదయం 5. 30 ని.ల నుండే పెన్షన్ పంపిణీకి క్షేత్రస్థాయిలో వస్తారని, మొదటి పెన్షన్ ను ఉదయం 6 గంటలకల్లా అందిస్తారన్నారు. వృద్ధాప్య, వితంతువు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, నేతకార్మికులు, సాంప్రదాయ చెప్పులు కుట్టేవారు, డప్పు కళాకారులూ, కళాకారులు, ఏ .ఆర్.టి. పెన్షన్దారులకు పెంచిన పెన్షన్ 4 వేలుతో పాటు 3 నెలల పెంచిన మొత్తం 3 వేల రూపాయలతో కలిపి జులై నెలలో 7 వేల రూపాయలు చొప్పున లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులు, మల్టి డిఫార్మిటి లెప్రసీ పెన్షన్లదారులకు 3 నుండి 6 వేల రూపాయలకు పెన్షన్ పెంపుదల చేయడమైనదన్నారు. తీవ్రమైన హీమోఫీలియా , ద్వైపాక్షిక ఎలిఫాంటీయాసిస్ గ్రేడ్ –4, డయాలసిస్ చేయించుకోని క్రానిక్ కిడ్నీ వ్యాధిగ్రస్తులు, కిడ్నీ, కాలేయం మరియు గుండె మార్పిడి చేసుకున్నవారికి 5 వేల రూపాయల నుండి 10 వేల రూపాయలకు పెన్షన్ పెంపుదల చేయడం జరిగిందన్నారు. చక్రాల కుర్చీ లేదా మంచానికి పరిమితమైన పక్షవాతం తో బాధపడేవారికి , తీవ్రమైన కండరాల క్షీణత కేసులు మరియు ప్రమాద బాధితులు చక్రాల కుర్చీకి లేదా మంచానికి పరిమితమైనవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు.
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. విజయరాజు, డి పి ఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ప్రభృతులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

కరెంటు సమస్యలు తలెత్తకుండా చూడాలి: ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లా , జనసముద్రం న్యూస్, జూన్ 29:
గ్రామాలలో కరెంటు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అధికారులకు సూచించారు. శనివారం చిన్న శంకరంపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇప్పటివరకు నిధులు మంజూరు కాలేదని, చేతి నుండి డబ్బులు వేశామని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. జూలై నెలలో ఎంపీటీసీల పదవీకాలం పూర్తివతున్న సందర్భంగా ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్న శంకరంపేటలో సహకార సంఘం భవనాల సముదాయాన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షుడు చిట్టి దేవేందర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మన్నన్, డిప్యూటీ

ఎమ్మార్వో చంద్రశేఖర్ గౌడ్, అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మీ ప్రవీణ్, మెడికల్ ఆఫీసర్ సింధు, ఏబీఎన్

ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసిన రాఘవపూర్ రేషన్ డీలర్ , తోట శ్రీనివాస్ 3,23000 రికవరీ ఎవరు చేస్తారు ?

జనసముద్రం న్యూస్,జూన్ 29
(పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్)
పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో చౌక ధరల దుకాణం నెంబర్ 3610054 రేషన్ డీలర్ గా , ఎంపీటీసీ గా కొనసాగుతున్న తోట శ్రీనివాస్ తేదీ : 22 జూన్ 2024 రోజున పెద్దపల్లి ఎంపీడీవో కు రాజీనామా లేఖను ఇచ్చారు. తేదీ : 25 జూన్ 2024 రాజీనామా ఆమోదం అవ్వడంతో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో పెద్దపల్లి కార్యాలయం ద్వారా తేదీ : 29 జూన్ 2024 శనివారం రోజు రాజీనామా లేఖ వెలుగులోకి వచ్చింది. రేషన్ డీలర్ , ఎంపీటీసీ తోట శ్రీనివాస్ పై
రాఘవపూర్ గ్రామానికి చెందిన స.హా.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ జీవో .ఎంఎస్ నెంబర్ 20 కన్స్యూమర్ ఎఫైర్ ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ (సి.ఎస్.1-సిసిఎస్) డిపార్ట్మెంట్ తేదీ : 06-09-2018 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్ల ఎంపిక అర్హత నియమ నిబంధన ప్రకారం ఎవరైనా గ్రామపంచాయతీ ఎంపీటీసీగా ఉన్న సభ్యుడు చౌక ధరల దుకాణం డీలర్ కి అనర్హుడు. అయినా 2019 నుండి 2024 వరకు తోట శ్రీనివాస్ రేషన్ డీలర్ కు అనర్హుడైన కొనసాగుతూనే ఉన్నాడని తేదీ : 23 నవంబర్ 2023 లో ప్రజావాణిలో కలెక్టర్ కి తోట శ్రీనివాస్ రేషన్ డీలర్ గా , ఎంపిటిసిగా కొనసాగడంపై ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదు పై ఆర్డిఓ పెద్దపల్లి , ఎమ్మార్వో , ఆర్ ఐ ఓ పెద్దపల్లి ద్వారా విచారణ జరగడం. జిల్లా ప్రజా పరిషత్ సీఈవో , ఎంపీడీవో పెద్దపల్లి ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ రెండు శాఖల్లో తేలింది ఒక్కటే తోట శ్రీనివాస్ రేషన్ డీలర్ గా , ఎంపిటిసి గా కొనసాగుతున్నారని ఈ రెండు శాఖల ద్వారా తోట శ్రీనివాస్ కు నోటీసులు అందాయి. కానీ ఎలాంటి చర్యలు జరగలేదు. రేషన్ డీలర్ లైసెన్స్ తొలగించలేదు. తోట శ్రీనివాస్ ఎంపీటీసీగా రాఘవపూర్ వారు పొందిన గౌరవ వేతనం తిరిగి చెల్లించాలని ఎంపీడీవో పెద్దపల్లి వారు జారీ చేసిన రెండు నోటీసుల ద్వారా 3,23000(మూడు లక్షల ఇరవై మూడు వేల) రూపాయలు తోట శ్రీనివాస్ ద్వారా ప్రభుత్వానికి చెల్లించేలా రికవరీ చేయలేదని ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వానికి విధేయులుగా ఉండాలని ప్రభుత్వ ఉత్తర్వులను అమలు పరచాలని పక్షపాత ధోరణి గా వ్యవహరించకూడదని బొబ్బిలి సత్యనారాయణ అధికారులపై అసహనాన్ని వ్యక్తం చేస్తూ రేషన్ డీలర్ కు అనర్హుడు అయినా ఎంపీటీసీగా పొందిన గౌరవ వేతనాన్ని రికవరీ చేసేలా చర్యలు చేపట్టాలని బొబ్బిలి సత్యనారాయణ అధికారులను కోరారు.

ఎమ్మెల్యే మద్దిపాటివెంకటరాజుకి ద్వారకాతిరుమలగ్రామ మండలఆర్యవైశ్యులు చిరుసత్కారం

(జనసముద్రంన్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గంప్రతినిధి)ద్వారకాతిరుమల,జూన్29 : ద్వారకాతిరుమల మండలం ద్వారకాతిరుమల గ్రామం ఆర్యవైశ్యులు గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు వారి కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి. దుస్సాల్వాతో సత్కరించి. శుభాకాంక్షలు తెలిపారు.

గోపాలపురం వాణిజ్యవిభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ మాట్లాడుతూ ద్వారకాతిరుమల గ్రామ మండలం ఆర్యవైశ్య సంగం సభ్యులు అందరం కార్యాలయంలో కలిసి పాల్గొనడం రానున్న రోజుల్లో ఆర్యవైశ్యుల సమస్యలపై పరిష్కారణ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే మద్దిపాటి తో సాధ్యమవుతుందని ఆర్యవైశ్యుల కుటుంబీకులు అందరం ఎమ్మెల్యే మద్దిపాటి విజయంలోతమ వంతు పాత్ర పోషించామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో. ఉప్పల లక్ష్మణరావు, గుడిమెట్ల గంగాధర్, కనకర్ల ఉమామహేశ్వరరావు, మురళి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్ ని కలిసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

జనసముద్రం న్యూస్బిక్కవోలు,జూన్:29
రాజమహేంద్రవరంలో కలెక్టరేట్ లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి పి. ప్రశాంతి I.A.S ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఆయన వెంట తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి,కర్రి శ్రీనివాసరెడ్డి,నాయకులు ఉన్నారు.

ప్రమాదవశాత్తూ నీటిలో జారి పడి వ్యక్తి మృతి

జనసముద్రంన్యూస్, జూన్29,
పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్.
మాచర్ల మండలం లోని పశువేముల గ్రామానికి వెళ్ళు దారిలో గల సూరమ్మ చెరువు నందు శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గడ్డం శ్రీనివాసరావు ,యాదవ కులానికి చెందిన 40 సం.ల వయస్సు గల అతను సూరమ్మ చెరువు నందు జీవాలను కడుగుతూ జారి నీటిలో పడి చనిపోయాడు.
చనిపోయిన వ్యక్తి 10నెలల క్రితం కొప్పునూరు గ్రామంలో తన అత్తగారి ఇంటి వద్ద ఉంటూ కొప్పు నూరు కి చెందిన గన్నేబోయిన శ్రీను అను వ్యక్తి వద్ద నాలుగు నెలల నుండి జీవాలు మేపుటకు జీతానికి ఉంటున్నాడు.

17వ వార్డులో వాటర్, శానిటైజర్ సమస్యలు పరిశీలించిన టీడీపీ బృందం

జనసముద్రంన్యూస్, జూన్ 29, పల్నాడు జిల్లా, మాచర్ల. పట్టణంలోని 17వ వార్డు లో డ్రైనేజీ, వాటర్ మరియు శానిటైజర్ సమస్యలను మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ,కంభం పార్టీ అనిల్ కుమార్ , బండ్ల శ్రీను పరిశీలించటం జరిగింది.
ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వారి వెంట ఉన్నారు.

చిన్నవెంకన్న శ్రీవారిని దర్శించుకున్న జనసేన పార్టీ ప్రోటోకాల్ చైర్మన్ మల్నీడి తిరుమలరావు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జూన్ 29: ప్రముఖ పుణ్యక్షేత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర జనసేన పార్టీ ప్రోటోకాల్ చైర్మన్ మల్నీడి తిరుమలరావు (బాబి) ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతోస్వామివారి దర్శనం అనంతరం శేష వస్త్రాన్ని చిత్రపటాన్ని వేద ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో.
ద్వారకాతిరుమల మండలం గ్రామ నాయకులు. గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ ,ఏలూరు జిల్లా సెక్రెటరీ. కూరాకుల బుజ్జి ,సీనియర్ నాయకులు గువ్వల మావుళ్ళు, బీసీ సెల్ అధ్యక్షులురేవూరి వెంకటేశ్వరరావు, ద్వారకాతిరుమల జనసేన పార్టీ కూటమి టౌన్ ప్రెసిడెంట్ అంజనీ కుమార్ పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram